## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

# జనసముద్రం న్యూస్

నిరంతర వార్తా ప్రవాహం

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి:04 | సంచిక:239 | శుక్రవారం మార్చి 27, 2026 | ఎడిటర్: వేణు గోపాల్ రెడ్డి | పేజీలు:08 | వెల.రూ. 2.00


## అన్ని రాష్ట్రాల సీఎంలతో రేపు మోదీ సమావేశం


**పశ్చిమాసియాలో ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం మరింత అప్రమత్తమయ్యింది.**

పశ్చిమాసియాలో ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం మరింత అప్రమత్తమయ్యింది. ఈ క్రమంలో అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులతో ప్రధాని మోదీ (రావీ వీశీసఅ) మార్చి 27న వర్చువల్‌గా సమావేశం కానున్నారు. శుక్రవారం సాయంత్రం 6.30గంటలకు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వారితో మాట్లాడనున్న ఆయన.. పశ్చిమాసియాలో పరిస్థితులు, భారత్ అనుసరిస్తున్న విధానాలను వివరించనున్నట్లు సమాచారం. పేజి 2లో ▶



## ట్రంప్ మూర్ఖానికి ప్రపంచదేశాలు మూల్యం

అమెరికా, ఇజ్రాయిల్ దేశాలు ఈ సంవత్సరపు అతిపెద్ద విలన్లుగా ప్రపంచంలో అవతరించారు. తమ యుద్ధ దాహానికి ప్రపంచాన్ని బలి తీసుకున్నారు. ఆయుధ సంపత్తి ఉందికదా అని ఇరాన్‌పై విచ్చలవిగిగా జరిపిన బాంబు దాడిలో ఇప్పటికే ఇరాన్ బాగా దెబ్బతింది. ఇరాన్ దాడుల్లో గల్ఫ్ దేశాలు కూడా దెబ్బిన్నాయి. ఈ క్రమంలో ఏం సాధించారో ట్రంప్ ప్రపంచానికి చెప్పాలి. గతంలో ఇరాక్‌లో ఇలాంటి దడి చేసి సద్దాం హెస్సేన్‌ను ఉరేశారు. ఇక్కడ ఖమేనీని చంపేశారు. వీరి యుద్దాలు ప్రపంచానికి సంకటంగా మారాయి. ట్రంప్ తీరుతో ప్రపంచం కొరివితో తలగోక్కున్నట్లుగా తయారయ్యింది. పేజి 2లో ▶



# విద్య, పేదల వైద్యం

## మాకు అత్యంత ప్రాధాన్యాంశాలు: సీఎం రేవంత్‌రెడ్డి

**ప్రభుత్వ ఆస్పత్రులకు:**

# 927 కోట్లు

**ప్రైవేటు ఆస్పత్రులకు:**

# 1,480 కోట్లు



హైదరాబాద్: విద్య, పేదల వైద్యం తమ ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యాంశాలని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. వైద్యానికి నిధులు కేటాయించి రాష్ట్రాన్ని రోల్ మోడల్‌గా తీర్చిదిద్దుతామని చెప్పారు. శాసనసభలో సీఎం మాట్లాడారు.

గత ప్రభుత్వం రాజీవ్ ఆరోగ్యశ్రీ బకాయిలను పెండింగ్‌లో ఉంచిందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ఇప్పటివరకు తమ ప్రభుత్వం రూ.2,408 కోట్లు చెల్లించినట్లు చెప్పారు. ప్రభుత్వ ఆస్పత్రులకు రూ.927 కోట్లు, ప్రైవేటు ఆస్పత్రులకు రూ.1,480 కోట్లు చెల్లించినట్లు సీఎం వివరించారు. శాసనసభలో ఆయన మాట్లాడారు. తమ ప్రభుత్వ హయాంలో రూ.2,046 కోట్ల విలువైన సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను పంపిణీ చేశామని చెప్పారు. గతంలో ఈ చెక్కుల విషయంలో అవినీతి జరిగిందన్నారు. 27 నెలల కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో పేదల వైద్యం కోసం రూ.4,500 కోట్లు చెల్లించామన్నారు.

టీచింగ్ కాలేజీలకు రోగులు వెళ్లడం లేదని సీఎం అన్నారు. ఈ కాలేజీల నిర్వహణను గ్రూప్-1 అధికారులకు అప్పగిస్తామని చెప్పారు. ప్రతి కుటుంబానికి జీవిత బీమా అందించేందుకు కొత్త పథకం తీసుకొచ్చామని వివరించారు. పేజి 2లో ▶

## నిమ్స్‌లో చికిత్స పొందుతున్న గద్దర్ భార్య విమల

**పరామర్శించిన భట్టి విక్రమార్క, మంత్రి పొన్నం ప్రభాకర్**



దివంగత ప్రజా గాయకుడు గద్దర్ సతీమణి విమల నిమ్స్ లో గాల్ బ్లాడర్ సమస్యతో బాధపడుతూ చికిత్స పొందుతున్నారు. మూడు రోజుల క్రితం నిమ్స్ లో చేరిన విమల గారికి నేడు సర్జరీ జరగనుంది. ఈ నేపథ్యంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి పొన్నం ప్రభాకర్ లు కొద్దిసేపటి క్రితం నిమ్స్ లో డైరెక్టర్ బీరప్పను కలిసి విమల కు అందుతున్న వైద్య సేవలు గురించి ఆరా తీశారు. విమల వెంట కుమారుడు సూర్యం కుటుంబ సభ్యులు ఉన్నారు.

## బస్సు ప్రమాదంపై రాష్ట్రపతి, ప్రధాని దిగ్భ్రాంతి



2లో..

## కవిత కొత్త పార్టీ

## తెలంగాణ ప్రజా జాగృతి

**నేడు నిజామాబాద్ వేదికగా ప్రకటన**
**రాజకీయ నిర్ణయాలు ప్రకటించే అవకాశం**



2లో..

## ఏప్రిల్ 2నుంచి 5 మండలాల్లో ఇంటిగ్రేటెడ్ భూభారతి

**సర్వే నుంచి రిజిస్ట్రేషన్ వరకు.. అంతా ఒకే గొడుగు కిందకు**

**ఒకే క్లిక్‌తో సమస్త భూ సమాచారం**
**ప్రతి సర్వేనెంబర్‌కు భూధార్ నెంబర్**
**రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**

తెలంగాణ భూపరిపాలనలో సరికొత్త శకం ఆరంభం కాబోతోందని గత ప్రభుత్వ హయాంలో ధరణి తెచ్చిన చిక్కుముడులను విప్పుతూ, రైతులకు అత్యంత పారదర్శకంగా, సులభతరమైన సేవలు అందించడమే లక్ష్యంగా కొత్తగా రూపొందించిన ఇంటిగ్రేటెడ్ భూభారతి పోర్టల్ ( ఇంటిగ్రేటెడ్ డిజిటల్ ల్యాండ్ రికార్డ్స్ మేనేజిమెంట్ సిస్టమ్) ను ఏప్రిల్ 2వ తేదీ నుంచి ఐదు మండలాల్లో ప్రయోగాత్మకంగా అమలు చేయనున్నట్లు రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రకటించారు.



2లో..

## తెలంగాణ స్పీకర్ ట్రైబ్యునల్‌కు హైకోర్టు నోటీసులు



హైదరాబాద్: ఎమ్మెల్యేల అనర్హత విషయంలో బీఆర్‌ఎస్ దాఖలు చేసిన పిటిషన్లపై తెలంగాణ హైకోర్టు విచారణ చేపట్టింది. స్పీకర్ ట్రైబ్యునల్‌కు, ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, సంజయ్ కుమార్‌కూ నోటీసులు జారీ చేసింది. పార్టీ మారిన ఇద్దరిపై స్పీకర్ ట్రైబ్యునల్ చర్యలు తీసుకోలేదని బీఆర్‌ఎస్ తరఫు న్యాయవాది కోర్టుకు వివరించారు. బీఆర్‌ఎస్ నుంచి కాంగ్రెస్‌లోకి మారినా ఎలాంటి చర్యలూ తీసుకోలేదని వాదించారు. స్పీకర్ ట్రైబ్యునల్ నిర్ణయాన్ని రద్దు చేయాలని వాదించారు. కడియం, సంజయ్‌పై అనర్హత వేటు వేయాలని కోరారు. వాదనలు విన్న ధర్మాసనం తదుపరి విచారణను ఏప్రిల్ 16కి వాయిదా వేసింది.

# సంపాదకీయం

## ఉన్నత విద్యకు 'కొత్త' గ్రహణం

ఉన్నత విద్యా వ్యవహారాల నిర్వహణకు విశ్వవిద్యాలయాల నిధుల సంఘం(యూజీసీ) స్థానంలో ఒక కొత్త సంస్థను ఏర్పాటు చేసేందుకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రభుత్వం పూనుకున్నది. ఆ సంకల్పంతోనే 'వికసిత్ భారత్ శిక్షా అధిష్ఠాన్' (వీబీఎస్ఏ) బిల్లును ప్రతిపాదించింది. యూజీసీ మాజీ సభ్యుడుగా ఆ ఉన్నత విద్యా సంస్థ రద్దుకు నేను ఒక్క కన్నీటి బొట్టు కూడా కార్చను. ఎందుకని? యూజీసీ ఒక విఫల వ్యవస్థ. విద్యావేత్తలేకాదు, విధాన రూపకర్తలు సైతం ఈ విషయమై ఏకాభిప్రాయంతో ఉన్నారు. అయితే జాతీయ నూతన విద్యా విధానం (ఎన్‌పీఏ)--2020 వాగ్దానం చేసినట్టుగా యూజీసీ స్థానంలో ఒక నూతన నియంత్రణ వ్యవస్థగా వీబీఎస్ఏ ఆవిర్భవిస్తే దానికి నేను సంతోషంగా మద్దతునిస్తాను. ఎన్‌పీఏ వాగ్దానం చేసిన సంస్థ ఎలా ఉంటుందో కూడా ఒకసారి గుర్తుచేస్తాను: 'వ్యవస్థలో నిరోధ సమతౌల్యాలను వ్యవస్థీకరించి, ప్రయోజనాల సంఘర్షణను సాధ్యమైనంతగా తక్కువ స్థాయిలో ఉంచుతూ అధికారాల కేంద్రీకరణను రూపుమాపే స్వతంత్ర, సాధికార సంస్థ ఒకటి ఉన్నతవిద్యా వ్యవస్థకు అత్యవసరం'.విచారకరమైన విషయమేమిటంటే ప్రస్తుతం పార్లమెంటు స్థాయీ సంఘం పరిశీలనలో ఉన్న ప్రతిపాదిత వీబీఎస్ఏ బిల్లు ఎన్‌పీఏ దార్శనికతకు విరుద్ధంగా ఉన్నది. కొత్త నియంత్రణ నిర్మాణం అధికారాల కేంద్రీకరణకు దోహదం చేసేదిగా ఉన్నది. ఇది ఉన్నత విద్య కేంద్రీకరణ, అధికార యంత్రాంగం పెరుగుదల, ఉన్నత విద్య వాణిజ్యీకరణకు దారి తీసేదిగా ఉన్నది. మరింత స్పష్టంగా చెప్పాలంటే ప్రస్తుత యూజీసీ వ్యవస్థకంటే రాబోయే వీబీఎస్ఏ వ్యవస్థ మరింత అధమమైనది. ఉన్నత విద్య సమున్నత లక్ష్యాల పరిపూర్తికి అది దోహదం చేయగలదని భావించడం ఒక భ్రమ మాత్రమే. 2010--13 సంవత్సరాల మధ్య యూజీసీ గౌరవ సభ్యుడిగా ఉన్న కాలంలో దేశ ఉన్నత విద్యా వ్యవహారాల నిర్వహణ ఎలా ఉంటుందో, అవి ఎలా నిర్దేశితమవుతాయో చాలా దగ్గరగా పరిశీలించే అవకాశం నాకు లభించింది. యూజీసీ ఒక అవినీతికర, అసమర్థ సంస్థ. ప్రయోజనాల సంఘర్షణ కూడా యూజీసీలో ముమ్మరంగా ఉన్నది. యూజీసీకి బాధ్యత వహించే విద్యావేత్తలు కేంద్ర ప్రభుత్వంలోని ఒక మంత్రిత్వ శాఖ జాయింట్ సెక్రటరీ నుంచి ఫోన్ వస్తే చాలు, ఎంతో విధేయంగా లేచి నిలబడి మరీ మాట్లాడడం పరిపాటి. ఇది నమ్మవలసిన నిజం. యూజీసీ స్వయం ప్రతిపత్తి అనేది కాగితాలకే పరిమితమైన విషయం.

యూజీసీలో మొట్టమొదటి అధికారిక ప్రయోజనాల సంఘర్షణకు మార్గదర్శకాలను ఆమోదింపజేయడం ఆ సంస్థ గౌరవ సభ్యుడిగా నేను సాధించిన ఏకైక విజయం. వాటి ప్రకారం, యూజీసీ కమిటీల సభ్యులు తమకు ఏవైనా సంభావ్య ప్రయోజన వైరుధ్యాలు ఉంటే వాటిని ప్రకటించాలి. తమకు భాగస్వామ్యం లేదా ప్రమేయమున్న సంస్థలకు సంబంధించిన నిర్ణయాల నుంచి వైదొలగాలి. అయితే నేను ప్రవేశపెట్టిన ఈ విధానమే నన్ను యూజీసీ నుంచి తొలగించేందుకు దారితీసింది! రాజకీయ క్రియాశీలత అన్న ఆరోపణపై నన్ను తొలగించారు. చెప్పవచ్చినదేమిటంటే యూజీసీ వ్యవస్థ ఉన్నతస్థాయి నుంచి సకల అధర్మాచరణలతో భ్రష్టుపట్టిపోయింది. దాన్ని పై నుంచి కింది దాకా సర్వసమగ్రంగా సంస్కరించవలసిన అవసరమున్నది.

ఇది నా ఒక్కడి అభిప్రాయం మాత్రమే కాదు. 2009లో ప్రొఫెసర్ యశ్‌పాల్ నేతృత్వంలోని ఒక కమిటీ కూడా ఇటువంటి అభిప్రాయాన్నే వ్యక్తం చేసింది. 'భారతదేశంలో ఉన్నత విద్య పునరుద్ధరణ, పునరుజ్జీవనం' పేరిట ఉన్న ఆ నివేదికను ప్రస్తుత సందర్భంలో చదవడం సత్ఫలితాల నివ్వగలదు. ఉన్నత విద్య ఒక వ్యాపార సరుకుకాదని, అది ఒక ప్రజా ప్రయోజనమని ఆ నివేదిక పేర్కొంది. విశ్వవిద్యాలయం ప్రాథమిక ఉద్దేశం జ్ఞాన సృష్టి, విమర్శనాత్మక ఆలోచనను పెంపొందించడం, ప్రజాస్వామ్య విలువలను ప్రోత్సహించడమని స్పష్టం చేసింది. ఉన్నత విద్యారంగం లాభాపేక్షతో నడిస్తే ఆ సమున్నత లక్ష్యాలను సాధించలేమని యశ్‌పాల్ కమిటీ అభిప్రాయపడింది. ఉన్నత విద్యారంగంలో ప్రమాణాలు నాణ్యమైనవిగా ఉండాలంటే ప్రభుత్వం నిధులు ఉదారంగా అందించాలని, విద్యా వ్యాపారీకరణ, విద్యా ప్రమాణాల పతనాన్ని అరికట్టేందుకు కఠినమైన నియంత్రణ ఉండాలని నివేదిక సిఫారసు చేసింది.

ప్రస్తుత వీబీఎస్ఏ బిల్లు ప్రతిపాదనలు యశ్‌పాల్ కమిటీ సిఫారసులకు విరుద్ధంగా ఉన్నాయి. ఈ బిల్లు చట్టంగా అమలులోకి వస్తే మూడు ప్రతికూల పరిణామాలు ఏకకాలంలో సంభవిస్తాయి: ఉన్నత విద్యా సంస్థలు స్వతంత్ర ప్రతిపత్తిని కోల్పోతాయి; బోధనా సిబ్బందికి విద్యా సంబంధ స్వేచ్ఛ కొరవడుతుంది; ఉన్నత విద్యా రంగంలో రాష్ట్ర ప్రభుత్వాల ప్రమేయం తగ్గిపోతుంది. ఇవి ఉన్నత విద్య ప్రజా ప్రయోజనాలను నెరవేరుస్తాయా? సామాజిక న్యాయానికి దోహదం చేస్తాయా? సమాధానాలు స్పష్టమే.

ఉన్నత విద్యా వ్యవస్థకు సంబంధించి కొత్త శాసన నిర్మాణంగా ఉద్దేశించినప్పటికీ వీబీఎస్ఏ బిల్లు నిజానికి 2018లో పార్లమెంటులో ప్రవేశపెట్టిన భారత ఉన్నత విద్యా కమిషన్ (హెచ్‌ఈసీఐ) కొత్త అవతారమే, సందేహం లేదు. హెచ్‌ఈసీఐ బిల్లు శాసనంగా రూపుదాల్చినప్పుడు అధికారాలు కేంద్రీకృతమై ఉన్నత విద్యావ్యవస్థ స్వతంత్ర ప్రతిపత్తిని, నిధుల లభ్యతను కోల్పోతుందని విద్యావేత్తలు, విద్యార్థిలోకం, రాజకీయ పక్షాల నుంచి తీవ్ర భయాందోళనలు వెల్లువెత్తడంతో ప్రభుత్వం ఆ బిల్లును ఉపసంహరించుకోక తప్పలేదు. అధికారాల కేంద్రీకరణ సమస్య గురించి నేటి కొత్త బిల్లు పట్టించుకోలేదు. పైగా అదే లక్ష్యాన్ని --అధికారాల కేంద్రీకరణ-- సాధించేందుకు మరింత సంక్లిష్ట సంస్థలను సృష్టించింది. సర్వాధికార హెచ్‌ఈసీఐకు బదులుగా మూడు వేర్వేరు సంస్థల --రెగ్యులేటరీ కౌన్సిల్, అక్రిడిటేషన్ కౌన్సిల్, అకడమిక్ స్టాండర్డ్స్ కౌన్సిల్-- ను పర్యవేక్షించే వీబీఎస్ఏ అనే సర్వోన్నత సంస్థ ఉనికిలోకి రానున్నది. అయితే అధికారాల కేంద్రీకరణ అనే మౌలిక లక్ష్యంలో ఎటువంటి పట్టు విడుపులు లేవు. ఆ మాటకొస్తే ఇది గతంలో కంటే మరింత దృఢతరమైనది. నాలుగు కీలక విషయాలలో ఈ మార్పును స్పష్టంగా చూడవచ్చు.

మొదటిది: ఈ కొత్త సంస్థల --జాతీయ విద్యా నియంత్రణ మండలి, జాతీయ అక్రిడిటేషన్ కౌన్సిల్, ఉన్నత విద్యా నిధుల మండలి, సాధారణ విద్యా మండలి-- వ్యవస్థకు ఎటువంటి స్వతంత్ర ప్రతిపత్తి లేదు. ఇవి వేర్వేరు విభాగాలే కానీ స్వతంత్రమైనవి కావు. వీబీఎస్ఏ, అది పర్యవేక్షించే మూడు సంస్థలు నిర్మాణ పరంగా ఒకే విధమైనవి. సంస్థ చైర్మన్‌ను, సభ్యులను పూర్తిగా కేంద్ర ప్రభుత్వమే నియమిస్తుంది. రాష్ట్ర విశ్వవిద్యాలయాలకు ప్రాతినిధ్యం వహించేవారిని కూడా కేంద్ర ప్రభుత్వమే నియమిస్తుంది. తన ఇష్టానుసారం చైర్మన్, సభ్యులను తొలగించే అధికారం, మొత్తం కమిషన్‌ను కొనసాగించడం లేదా రద్దు చేసే అధికారం కేంద్రానికి ఉన్నది. తమ రాజకీయ యజమానుల తరఫున కొంతమంది ఐఏఎస్ అధికారులు వీబీఎస్ఏ వ్యవహారాలను నియంత్రిస్తారు.రెండోది: ఉన్నత విద్యావ్యవస్థ నియంత్రణ 'సులభంగా, పటిష్ఠంగా' ఉంటుందని నూతన విద్యా విధానం--2020 ఇచ్చిన హామీకి విరుద్ధంగా వీబీసీఏకు బలవంతంగా జోక్యం చేసుకునే అధికారాలను కల్పించారు. గతంలో యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్‌కు గానీ, మరే ఇతర ఉన్నత విద్యా నియంత్రణ సంస్థకు గానీ ఇటువంటి అధికారాలు లేవు. తన పర్యవేక్షణలోని మూడు సంస్థల సిఫారసుల మేరకు ఉన్నత విద్యా సంస్థలు, వాటి నిర్వాహకులను శిక్షించేందుకు, ఒక డిగ్రీకి గుర్తింపును రద్దు చేసేందుకు, ఒక కళాశాల లేదా ఒక విశ్వవిద్యాలయాన్ని మూసివేయాలని ఆదేశించేందుకు వీబీసీఏకు సంపూర్ణ అధికారాలు ఉన్నాయి.

మూడోది: సమాఖ్య నిర్మాణాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేయడమనేది వీబీఎస్ఏ బిల్లులోని ఒక ప్రధాన ప్రతికూల అంశం. బహుశా అది దాని అత్యంత చెడ్డ లక్షణమని చెప్పవచ్చు. ఇప్పటికీ అత్యధిక విద్యార్థులు ఉండే ఉన్నత విద్యా సంస్థలకు నిధులు మంజూరు చేస్తూ వాటి వ్యవహారాలను పర్యవేక్షిస్తున్న రాష్ట్ర ప్రభుత్వాలకు వీబీఎస్ఏను నడపడంలో ఎటువంటి ప్రమేయం ఉండదు. 15 మంది సభ్యులలో ఒక స్థానానికి ఏటా ఒకరిని ఎంపిక చేయడం మినహా మరెలాంటి ప్రవేయానికి ఆస్కారం లేదు. ఇది కూడా వీబీఎస్ఏ ఆధ్వర్యంలోని మూడు సంస్థలకూ వర్తించదు. 2018 బిల్లు ఒక బలహీన సంప్రదింపుల వేదికను సమకూర్చింది. కేంద్ర విద్యామంత్రితో పాటు రాష్ట్ర ఉన్నత విద్యా మండళ్ల

## కవిత కొత్త పార్టీ తెలంగాణ ప్రజా జాగృతి

నిజామాబాద్,: తెలంగాణ రాజకీయాల్లో పెను సంచలనం సృష్టిస్తూ, తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత తన సొంత రాజకీయ పార్టీని ప్రకటించేందుకు సిద్ధమయ్యారు. తన రాజకీయ ప్రస్థానానికి పునాది వేసిన నిజామాబాద్ వేదికగానే ఈ కీలక నిర్ణయాన్ని వెల్లడించబోతున్నారు. శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకుని నిజామాబాద్‌లోని జాగృతి కార్యాలయంలో నిర్వహించే అధికారిక సమావేశంలో 'తెలంగాణ ప్రజా జాగృతి' పేరుతో కొత్త పార్టీని ఆమె ప్రకటించనున్నారు. పార్టీ ఆవిర్భావ వేడుకల తేదీని కూడా అదే వేదిక నుంచి వెల్లడించేందుకు సర్వం సిద్ధమైంది. రాబోయే నెలలో నిర్వహించనున్న భారీ బహిరంగ సభలో పార్టీ జెండా, అజెండా , పార్టీ గుర్తును ప్రజల ముందుకు తీసుకురావాలని కవిత భావిస్తున్నారు. ఈ పార్టీ ఆవిర్భావ వేడుకల్లో పెద్ద ఎత్తున చేరికలు ఉండేలా ఇప్పటికే ప్రణాళికలు సిద్ధం చేశారు. కేవలం పార్టీ ప్రకటనకే పరిమితం కాకుండా, కవిత రాబోయే ఎన్నికల్లో ఏ నియోజకవర్గం నుంచి పోటీ చేస్తారనే అంశంపై కూడా ఈ సమావేశంలో స్పష్టత వచ్చే అవకాశం ఉంది. గతంలో నిజామాబాద్ ఎంపీగా ఐదేళ్ల పాటు పనిచేసిన అనుభవం ఉండటంతో, అదే పార్లమెంట్ పరిధిలోని బోధన్ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి ఆమె బరిలోకి దిగుతారని రాజకీయ వర్గాల్లో బలంగా వినిపిస్తోంది.

కవిత ఈ కొత్త ప్రస్థానాన్ని ప్రారంభించాలని నిర్ణయించుకోవడంతో ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలోని బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యేలలో ఒక్కసారిగా గుబులు మొదలైంది. ముఖ్యంగా బోధన్ మాజీ ఎమ్మెల్యే షకీల్ వంటి నేతలు కవిత నిర్ణయంతో ఆందోళన చెందుతున్నట్లు తెలుస్తోంది. కవిత వెంట ఎంతమంది కీలక నేతలు నడుస్తారు, ఎంతమంది మాజీ ఎమ్మెల్యేలు ఆమె పార్టీలో చేరతారనేది ఇప్పుడు రాష్ట్ర రాజకీయాల్లో హాట్ టాపిక్‌గా మారింది. తెలంగాణలో మూడో ప్రత్యామ్నాయంగా ఎదిగే లక్ష్యంతో వస్తున్న ఈ కొత్త పార్టీ, భవిష్యత్తులో రాష్ట్ర రాజకీయ సమీకరణాలను ఏ విధంగా మారుస్తుందో వేచి చూడాలి.

## ఏప్రిల్ 2నుంచి 5 మండలాల్లో ఇంటిగ్రేటెడ్ భూభారతి

గురువారం నాడు సచివాలయంలోని తన కార్యాలయంలో రెవెన్యూ, సర్వే, స్టాంప్స్ / రిజిస్ట్రేషన్ , ఎన్ఐసి అధికారులతో మంత్రి సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రిగారు మాట్లాడుతూ గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిగారి ఆలోచన మేరకు తెలంగాణ ప్రజల ఆశలు, ఆకాంక్షలకు అనుగుణంగా భూపరిపాలన సేవలను మరింత వేగవంతంగా అందించడానికి రెవెన్యూ. స్టాంప్స్/ రిజిస్ట్రేషన్ , సర్వే విభాగాలను ఒకే గొడుగు కిందకు తెస్తూ భూభారతి పోర్టల్‌ను అభివృద్ధి చేయడం జరిగిందని తెలిపారు. ప్రతి భూలావాదేవీ వివరాలు కనిపించేలా పారదర్శకంగా ఈ పోర్టల్‌ను రూపొందించినట్లు వెల్లడించారు. ఈ ఇంటిగ్రేటెడ్ భూభారతి పోర్టల్ ను నారాయణపేట జిల్లా కొస్గి, రంగారెడ్డి జిల్లా అమన్‌గల్, సంగారెడ్డి జిల్లా వట్‌పల్లి, ఖమ్మం జిల్లా కుసుమంచి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట మండలాల్లో వచ్చేనెల 2వ తేదీ నుంచి ప్రయోగాత్మకంగా అమలు చేస్తామని తెలిపారు. ఈ పైలట్ మండలాల్లో మెరిట్–డీమెరిట్ లను క్షుణ్ణంగా పరిశీలించి వాటికి అవసరమైన మార్పులు చేర్పులు చేసి రెండవ దశలో రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో అమలు చేస్తామని తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు భూభారతి చట్టాన్ని తీసుకువచ్చామని అలాగే ధరణి పోర్టల్‌ను బంగాళాఖాతంలో కలిపి భూభారతి పోర్టల్‌ను కూడా తీసుకురావడం జరిగిందన్నారు. భూభారతి చట్టంలో పేర్కొన్నవిధంగా వ్?వసాయ భూములకు సంబంధించి క్రయ విక్రయదారులకు ఇబ్బంది లేకుండా రిజిస్ట్రేషన్ సమయంలో సర్వే మ్యాపును జతపరచే నిబంధనను ఈ ఐదు మండలాల్లో అమలు చేస్తున్నట్లు వెల్లడించారు.తద్వారా రాష్ట్రంలో భూవివాదాలకు పరిష్కారం లభిస్తుందన్నారు. ఈ ఐదు మండలాల్లో ప్రతి సర్వే నెంబరుకు ఆధార్ నెంబర్ మాదిరిగానే భూధార్ నెంబర్‌ను కూడా ఇస్తామని తెలిపారు. ఇప్పటికే ప్రయోగాత్మకంగా నక్షాలేని ఐదు గ్రామాల్లో రీసర్వే నిర్వహించి భూధార్ నెంబర్‌ను కేటాయించడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గారి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం ఏ నిర్ణయం తీసుకున్నాకూడా ప్రజా కోణంలోనే ఉంటుందన్నారు. ఒక క్లిక్ తో రైతులకు సంబంధించిన భూముల పూర్తి సమాచారం లభించేలా చాలా సులువుగా, సులభతరంగా ఉండేలా ఇంటిగ్రేటెడ్ భూభారతి పోర్టల్‌ను రూపొందించామని ఆధార్ నెంబర్‌తో అనుసంధానమైన మొబైల్ నెంబర్ ద్వారా లాగిన్ అయిన వెంటనే కావలసిన సమాచారం లభిస్తుందన్నారు. అదేవిధంగా ఈ పోర్టల్‌లో ప్రధానంగా సమాచారం సేవలు, సర్వే సేవలు, కరెక్షన్ సేవలు, అప్పీల్ సేవలు, రిజిస్ట్రేషన్ సేవలతోపాటు సిటిజన్ డాష్ బోర్డు సేవలకు సంబంధించి మైల్యాండ్ పోర్ట్‌ఫోలియో, నాలా ఆర్డర్స్, రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్ వివరాలు, ఫీడ్‌బ్యాక్, సంబంధిత అధికారుల వివరాలు, ఆర్వోఆర్, భూధార్ నెంబర్, దరఖాస్తు వివరాలు, మ్యూటేషన్, ఈసీ, మార్కెట్ విలువ, విలేజ్ మ్యాప్, ప్రతి సర్వేనెంబర్‌కు మ్యాప్, ఆర్వోఆర్, గ్రామాల నక్షా, పాస్ బుక్ కరెక్షన్, వంటి పూర్తి సమాచారం, సేవలు లభించేలా మూడు విభాగాలను అనుసంధానం చేస్తూ భూభారతి పోర్టల్ ను పూర్తి స్దాయిలో ప్రజలకు చేరువ చేయబోతున్నామని తెలిపారు. రిజిస్ట్రేషన్, ఇతర భూసేవలకు సంబంధించి దరఖాస్తు చేసుకున్నప్పటి నుంచి ఆ పక్రియ పూర్తయ్యేవరకు ప్రతి స్టేజ్ లో దాని వివరాలను తెలియజేస్తూ ఎస్.ఎమ్.ఎస్ ద్వారా ఖాతాదారునికి సమాచారం కూడా అందుతుందన్నారు. ధరణి పోర్టల్‌లో 36 మాడ్యూల్స్ ఉండగా భూభారతి పోర్టల్‌లో ఒకే ఛాప్టర్ కింద తీసుకువచ్చామన్నారు. ఈ సమావేశంలో రెవెన్యూ కార్యదర్శి డి.ఎస్. లోకేష్ కుమార్, స్టాంప్స్ / రిజిస్ట్రేషన్ ఐజీ రాజీవ్ గాంధీ హనుమంతు, ఎన్ఐసి అధికారులు పాల్గొన్నారు.

## విద్య, పేదల వైద్యం మాకు అత్యంత ప్రాధాన్యాంశాలు: సీఎం రేవంత్‌రెడ్డి

విదేశాల్లో నిపుణులైన వైద్యుల సేవలను వినియోగించుకోవాలని ప్రభుత్వం ఆలోచిస్తోందన్నారు. గోషామహల్‌లో 30 ఎకరాల్లో రూ.3వేల కోట్లతో ఉస్మానియా ఆస్పత్రి నిర్మిస్తున్నామన్నారు. ఆ పనులు వేగంగా జరిగేందుకు చర్యలు తీసుకున్నామని వివరించారు. ప్రభుత్వానికి సలహాలు, సూచనలు ఇస్తే స్వీకరిస్తామన్నారు.

## బస్సు ప్రమాదంపై రాష్ట్రపతి, ప్రధాని దిగ్భ్రాంతి

దిల్లీ: ఏపీలోని మార్కాపురం జిల్లాలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంపై రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము, ప్రధాని మోదీ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. బస్సు ప్రమాదంలో పలువురు సజీవదహనం కావడం అత్యంత విషాదకరమని మోదీ అన్నారు. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నట్లు పేర్కొన్నారు. మృతుల కుటుంబాలకు రూ.2లక్షలు, గాయపడిన వారికి రూ.50 వేల చొప్పున పరిహారం ప్రకటించారు.

### సిఎంతో సామాజిక కార్యకర్త నిఖిల్ డే బృందం భేటీ

తెలంగాణ శాసనమండలి కాన్ఫరెన్స్ హాల్ లో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డిని ప్రముఖ సామాజిక కార్యకర్త నిఖిల్ డే బృందం కలిసింది. తెలంగాణలో ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న పలు కార్యక్రమాలను నిఖిల్ డే ప్రశంసించారు. ప్రస్తుతం రాష్ట్ర స్థాయిలో చేపడుతున్న ప్రజా వాణి కార్యక్రమాన్ని రెవెన్యూ డివిజన్ స్థాయికి తీసుకెళ్ళేందుకు ఈ భేటీలో సమాలోచనలు జరిగాయి. అందుకు సంబంధించి తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను సీఎం ఆదేశించారు.రాజస్థాన్ ప్రభుత్వం చేపడుతున్న జన్ సూచన పోర్టల్ తరహాలో తెలంగాణ లోనూ 'ప్రజా సూచన పోర్టల్ ' ఏర్పాటు చేయాలని చర్చ జరిగింది. వివిధ శాఖల ఆధ్వర్యంలో ప్రభుత్వం చేపడుతున్న అన్ని పథకాలకు సంబంధించిన వివరాలను ఒకే చోటఈ పోర్టల్ లో అందుబాటులో ఉంచుతారు. ఐటీ శాఖ ద్వారా ఈ పోర్టల్ ను అభివృద్ధి చేయాలని అధికారులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలు జారీ చేశారు.తెలంగాణ గిగ్ వర్కర్స్ బిల్ ను నిఖిల్ డే ప్రశంసించారు. ఈ బిల్ దేశంలోనే చారిత్రాత్మకంగా నిలుస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో ప్లానింగ్ బోర్డు వైస్ చైర్మన్ చిన్నా రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, ఉన్నతాధికారులు దాన కిషోర్, వి. శేషాద్రి, బి. అజిత్ రెడ్డి,

## ట్రంప్ మూర్ఖానికి ప్రపంచదేశాలు మూల్యం !

మొదటి పేజీ తరువాయి

ఇరాన్‌ను లొంగదీసుకుంటానని ప్రగల్భాలు పలికిన అమెరికా అధ్యక్షుడు ట్రంప్.. క్రమంగా వెనక్కి జారుకున్నారు. చర్చలు జరుగుతు న్నాయని, ఐదు రోజులపాటు యుద్ధానికి విరామం ఇస్తున్నామని ప్రకటించారు. అయితే, ఇరాన్ మాత్రం.. యుద్ధం మొదలైనప్పటి నుంచీ ఇప్పటి వరకూ.. తమకూ అమెరికాకు మధ్య ఎటువంటి చర్చలు జరగలేదని, తాము చర్చలకు సిద్ధంగా లేమని స్పష్టం చేసింది. మీరు దాడులు మొదలు పెట్టి మీరే షరతులు పెడతారా అని నిలదీసింది. మేమూ షరతలు పెడతామని చెప్పింది. మొత్తమ్మీద, ట్రంప్ మాటలకు విశ్వసనీయత లేద ని, రోజుకో మాట మాట్లాడటమే ఆయన తీరని మరోసారి రుజువైంది. ఏదేమైనా.. ట్రంప్ వెనక్కి తగ్గటం మాత్రం కాదనలేని వాస్తవం. ట్రంప్ తీరుపై స్వదేశంలోనూ తీవ్ర వ్యతిరేకత వస్తోంది. ఇజ్రాయిల్ కోల్పోయిందేమీ లేదు క అనీ, అమెరికా భారీగా నష్టాన్ని మూటగట్టుకుంది. ఓ రకంగా చెప్పాలంటే యుద్ధంలో ఇరాన్ గెలిచిందనే చెప్పాలి. ఇరాన్ మీద కయ్యానికి కాలు దువ్వినప్పుడు అమెరికా–ఇజ్రాయెల్ లకు ఓ స్పష్టమైన లక్ష్యం లేదు. ఖమేనీ సారథ్యంలోని ప్రభుత్వాన్ని పడగొడతామని ఒకసారి, ఇరాన్ అణ్వాయుధాలను తయారు చేయకుండా చూడటం అని మరోసారి, ఇరాన్ నుంచి అమెరికాకు ముప్పు పొంచి ఉందని, ఆ దేశాన్ని లొంగదీసుకుంటామని ఇంకోసారి.. ఇలా పూటకో మాట చెప్పారు ట్రంప్. మరోవైపు, తమ మీద రుద్దిన ఈ యుద్ధాన్ని ఎదుర్కొని తమ దేశ సమగ్రతను కాపాడుకునే ఏకైక, స్పష్టమైన లక్ష్యంతో ఇరాన్ యుద్ధంలోకి దిగింది. అంతులేని యుద్ధాలకు ముగింపు పలుకుతానని, అమెరికాను మళ్లీ గొప్ప దేశంగా మారుస్తానంటూ రెండోసారి అధికారంలోకి వచ్చిన ట్రంప్.. అమెరికాకు ఏ విధంగానూ అవసరం లేని యుద్ధం చేస్తున్నారన్న భావన అమెరికన్లలో వ్యాపించింది. తాము కట్టిన పన్నుల్ని నెతన్యాహూ కోసం ఎందుకు ఖర్చు చేస్తున్నారని వారు ప్రశ్నిస్తున్నారు. మరోవైపు, అమెరికాలో పెట్రోల్, డీజిల్ ధరలు ఇటీవలి కాలంలో ఎన్నడూ లేనంత పెరిగాయి. స్థిరచిత్తం లేని ట్రంప్ మాటలతో, చేతలతో అమెరికా అధ్యక్ష పదవి ఓ జోకులాగా తయారైంది. స్వయంగా ట్రంప్ మద్దతుదారులు కూడా ఈ యుద్ధాన్ని సమర్థించటం లేదు. సర్వేల్లో ట్రంప్ ప్రజాదరణ రోజురోజుకీ దిగజారుతోంది. మరోవైపు, ఈ ఏడాది చివర్లో అమెరికా ప్రతినిధుల సభకు ఎన్నికలు జరగనున్నాయి. అధికారపక్షమైన రిపబ్లికన్ పార్టీకి పరిస్థితులు ఏమాత్రం సానుకూలంగా లేవన్న సంకేతాలు వెలువడుతున్నాయి. ఈ నేపథ్యంలోనే, తాజాగా వెనక్కి తగ్గారన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. వెనెజువెలాలో అధ్యక్షుడు మదురో అధికారిక నివాసంపై దాడి చేసి రాత్రికి రాత్రి కిడ్నాప్ చేసి అమెరికాకు తీసుకొచ్చిన ట్రంప్.. ఇరాన్ మీద కూడా అదే ఎ÷–లాన్ అమలు చేయాలని భావించారు. ఇరాన్ సుప్రీం లీడర్ ఖమేనీ రాజధాని టెహ్రాన్‌లో సైనిక, పౌర ఉన్నతాధికారులతో సమావేశమైన తరుణంలో వారి మీద అమెరికా, ఇజ్రాయెల్ అకస్మాత్తుగా బాంబులు కురిపించాయి. వారిని హత్య చేసి యుద్ధం ప్రారంభించాయి. ఖమేనీ హత్య తర్వాత.. అప్పటి వరకూ ఉన్న అంతర్గత విభేదాలు, ప్రభుత్వం మీద ఉన్న అసమ్మతిని కూడా పక్కనపెట్టి.. దేశ పరిరక్షణకు యావత్ ఇరాన్ ఒక్కటైంది. ఆ దేశంలోని ప్రతీ పట్టణంలో.. ఓవైపు క్షిపణులు, బాంబులు పడుతున్నా కూడా బెదరకుండా.. రోడ్ల మీదికి పెద్ద సంఖ్యలో వచ్చి ప్రభుత్వానికి మద్దతు ప్రకటిస్తూ ర్యాలీలు జరిపారు. ఇప్పటికీ ఇవి కొనసాగుతున్నాయి. ఇరాన్ బలాబలాలేమిటి అన్నది సమగ్రంగా సమీక్షించకుండానే ట్రంప్ ఈ యుద్ధంలోకి దిగారు. అమెరికా సైన్యాధికారులతో సంప్రదించలేదు. ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు నేతృత్వంలోని శక్తిమంతమైన యూదు లాబీ మాటలువిని ట్రంప్ యుద్ధం నిర్ణయం తీసుకున్నారని స్వయంగా అమెరికా ఉగ్రవాద నిరోధక విభాగం డైరెక్టర్ జో కెంట్ వెల్లడించి నిరసనగా పదవికి రాజీనామా చేశారు. గల్ఫ్ మొత్తానికి యుద్ధాన్ని విస్తరిస్తుందని ట్రంప్, నెతన్యాహు ఊహించి ఉండరు. ఇక హొర్ముజ్ జలసంధిని అడ్డుకోవటం ద్వారా ఇరాన్ తన వద్ద ఉన్న బ్రహ్మాస్త్రాన్ని ప్రయోగించింది. దీంతో యుద్ధం ప్రభావం యావత్ ప్రపంచం మీద పడింది. దీనికి ట్రంప్ దూకుడే కారణం. ప్రపంచం యావత్తూ గ్యాస్, ఇంధనాల కొరతతో అల్లుడుతోంది. ఆయా దేవాల ఆర్థిక స్థితి దారుణంగా పడిపోయింది. ఇప్పట్లో ఈ నష్టాల నుంచి కోలుకోవడం ఎవరికైనా కష్టమే.

## మార్కాపురం మృతులకు కేబినేట్ సంతాపం

:ప్రకాశం జిల్లా మార్కాపురంలో జరిగిన ఘోర బస్సు ప్రమాదంపై ఏపీ కేబినెట్ భేటీలో చర్చించారు. మృతుల కుటుంబాలకు మంత్రివర్గం ప్రగాఢ సంతాపం తెలిపింది. ఈ సందర్భంగా బస్సు ప్రమాద బాధితులకు ఏపీ ప్రభుత్వం పరిహారం ప్రకటించింది. మృతుల కుటుంబాలకు రూ.5 లక్షలు, గాయపడిన వారికి రూ.2 లక్షల చొప్పున పరిహారం ప్రకటించింది. క్షతగాత్రులకు అందుతున్న వైద్య సేవలను పర్యవేక్షించాలని మంత్రులు, అధికారులకు సీఎం చంద్రబాబు ఆదేశాలు జారీ చేశారు. బస్సు ప్రమాద ఘటనపై పూర్తిస్థాయి విచారణ జరిపి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. మార్కాపురం మండలం రాయవరం సమీపంలో గురువారం తెల్లవారుజామున జరిగిన ఘోర బస్సు ప్రమాదంలో 14 మంది సజీవ దహనం అయ్యారు. ప్రైవేటు బస్సు, టిప్పర్ ఢీకొనడంతో ప్రమాదం జరిగింది. ప్రమాద సమయంలో బస్సులో 35 మంది ప్రయాణికులు ఉన్నారు. వీరిలో 14 మంది చనిపోగా.. 21 మంది తీవ్రంగా గాయపడ్డారు. క్షతగాత్రులను చికిత్స నిమిత్తం స్థానిక ఆస్పత్రులకు తరలించారు. అయితే మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని తెలుస్తోంది.

## అన్ని రాష్ట్రాల సీఎంలతో రేపు మోదీ సమావేశం

మొదటి పేజీ తరువాయి

**ఆ సీఎంలు దూరంగా..**

వచ్చే నెలలో అసెంబ్లీ ఎన్నికలు (ూాంంవఎశ్రీఎ జుశ్రీవష్‌ఱశీఅం) జరగనున్న రాష్ట్రాల ముఖ్యమంత్రులు మాత్రం ఈ సమావేశానికి దూరంగా ఉండనున్నట్లు తెలిసింది. అయితే, ఆయా రాష్ట్రాల ప్రధాన కార్యదర్శులతో కేబినెట్ సెక్రటరీ ప్రత్యేకంగా సమావేశం కానున్నారు. ప్రధాని–సీఎంల వీడియో కాన్ఫరెన్స్‌లో తీసుకున్న వివరాలను సీఎస్‌లకు వెల్లడించి.. ఆయా రాష్ట్రాల్లో అమలు చేసేలా కేబినెట్ సెక్రటరీ సూచించనున్నట్లు సమాచారం.ఇటీవల పార్లమెంటు ఉభయసభల్లో మాట్లాడిన ప్రధాని మోదీ.. యుద్ధం వల్ల ప్రపంచవ్యాప్తంగా నెలకొన్న సంక్లిష్ట పరిస్థితులు దీర్ఘకాలం కొనసాగే అవకాశాలున్నాయన్నారు. ఇది పరీక్షా సమయమేనని తెలిపారు. సంక్షోభం నుంచి బయటపడటంలో రాష్ట్రాలన్నీ కేంద్రంతో కలిసి టీమ్ ఇండియాలా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఎలాంటి పరిస్థితినైనా ఎదుర్కొనేందుకు ప్రజలు సిద్ధమై ఉండాలని కోరారు. ఈ క్రమంలోనే అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులతో సమావేశానికి సిద్ధమవడం ప్రాధాన్యం సంతరించుకుంది.

## బస్సు కండిషన్‌పై ముందే హెచ్చరించిన ప్రయాణికులు

ప్రమాదం నేపథ్యంలో కీలక విషయం వెల్లడైంది. బస్సు కండీషన్‌పై అందులోని ప్రయాణికులు ముందుగానే ఆందోళన వ్యక్తం చేశారు. కండీషన్ సరిగా లేదని డ్రైవర్‌తో చెప్పారు. దీంతో బస్సు సిబ్బంది యర్రగొండపాలెం వద్ద గంటసేపు నిలిపి మరమ్మతులు చేశారు. అనంతరం బయల్దేరిన కొంత సమయం తర్వాత మార్కాపురం సమీపంలోని రాయవరం వద్ద ఈ ఘోరం జరిగిపోయింది. బస్సు డ్రైవర్‌ను అధికారులు విచారిస్తే స్టీరింగ్ స్టక్ అయిందని చెప్పినట్లు తెలిసింది.

# బెల్లంపల్లి మున్సిపల్ అభివృద్ధికి సమిష్టిగా కృషి చేద్దాం,

- మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,
- బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్,

జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్





మార్చి 26, 2026: మంచిర్యాల జిల్లాలోని బెల్లంపల్లి మున్సిపాలిటీ అభివృద్ధికి అందరం సమిష్టిగా కృషి చేద్దామని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని బెల్లంపల్లి మున్సిపల్ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన బడ్జెట్ సమావేశానికి మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య, బెల్లంపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు గడ్డం వినోద్, బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్, మున్సిపల్ కమిషనర్ సంపత్, చైర్ పర్సన్ దావ స్వాతి, వైస్ చైర్ పర్సన్ సత్యనారాయణ లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ బెల్లంపల్లి మున్సిపల్ అభివృద్ధికి సమిష్టిగా కృషి చేద్దామని తెలిపారు. మున్సిపల్ పరిధిలో వివిధ విభాగాలలో పని చేస్తున్న సిబ్బందికి సకాలంలో వేతనాలు అందించాలని, ఈ మేరకు మున్సిపల్ పరిధిలోని ఇంటి పన్ను, ఇతర పన్నులను 100 శాతం వసూలు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. పారిశుద్ధ్య నిర్వహణలో భాగంగా ప్రతి రోజు ప్రతి ఇంటి నుండి చెత్తను సేకరించేందుకు డి ఎం ఎఫ్ టి నిధుల నుండి ఆటోలు అందించడం జరిగిందని తెలిపారు. బెల్లంపల్లి మున్సిపల్ అభివృద్ధికి సి.ఎస్.ఆర్. నిధుల నుండి 2 కోట్ల 50 లక్షల రూపాయలు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. మున్సిపల్ పరిధిలోని అంతర్గత రహదారులు, మురుగు కాలువల నిర్మాణం చేపట్టడం జరుగుతుందని, విద్యుత్ బిల్లులు తగ్గించే ఆలోచనలో భాగంగా సోలార్ లైటింగ్ ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. మున్సిపల్ పరిధిలోని అన్ని వార్డులలో నిరంతరం త్రాగునీటిని సరఫరా చేసేందుకు పనులు కొనసాగుతున్నాయని, ముల్కల్ల నుండి నీటిని అందించే విధంగా చర్యలు తీసుకుంటున్నామని, శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టులో సమృద్ధిగా నీటి నిల్వలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. మున్సిపల్ పరిధిలోని వార్డులలో సిబ్బంది కొరత ఉన్నట్లయితే నమకూర్చుకునేందుకు పాలకవర్గం సమన్వయంతో చర్యలు తీసుకోవచ్చని, ప్లాస్టిక్ వ్యర్థాలను నిబంధనల ప్రకారం విక్రయించి మున్సిపాలిటీకి ఆదాయం సమకూర్చడం జరుగుతుందని తెలిపారు. మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్ లలో షాపులు తీసుకున్న వారి వద్ద నుండి అద్దె క్రమం తప్పకుండా వసూలు చేయాలని, ఖర్చులు తగ్గించి ఆదాయం పెంపొందించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. 2026-27 సంవత్సరానికి గాను అంచనా బడ్జెట్ 32 కోట్ల 42 లక్షల రూపాయల అంశాలకు కౌన్సిల్ సభ్యులు ఆమోదం తెలిపారని, ఇందులో 4 కోట్ల 77 లక్షల రూపాయలు సాధారణ ఆదాయం (గ్రాంట్లు కాకుండా), 26 కోట్ల 28 లక్షల రూపాయల గ్రాంట్లు, 81 లక్షల రూపాయల డిపాజిట్లు, అడ్వాన్సులు, 55 లక్షల రూపాయల నిలువ ఉంటుందని తెలిపారు.

బెల్లంపల్లి శాసనసభ్యులు గడ్డం వినోద్, మాట్లాడుతూ బెల్లంపల్లి మున్సిపల్ పరిధిలోని 34 వార్డులలో 1 సంవత్సర కాలంలో మురికివాడలను పూర్తిగా అభివృద్ధి చేసే విధంగా అందరి సమన్వయంతో చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. మున్సిపల్ అభివృద్ధి ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలని, మున్సిపల్ పరిధిలోని పారిశుద్ధ్యం, ప్రభుత్వ పాఠశాలల నిర్వహణ, ప్రజా సమస్యల పరిష్కారంపై పాలకవర్గ సభ్యులు జవాబుతారీతనంతో వ్యవహరించాలని తెలిపారు. మున్సిపల్ పరిధిలోని అన్ని రంగాలను అభివృద్ధి చేసే విధంగా బడ్జెట్ కేటాయించడం జరుగుతుందని, ఆయా కేటాయింపుల ప్రకారంగా నిధులను వినియోగించి అభివృద్ధి చర్యలు చేపట్టాలని తెలిపారు. నియోజకవర్గ పరిధిలోని అర్హత గల ప్రతి లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లు అందే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ వార్డుల కౌన్సిలర్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# హనుమకొండ జిల్లా స్థాయిల కాంగ్రెస్ కమిటీల రద్దు

- డిసిసి అధ్యక్షులు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి



ఎల్కతుర్తి మార్చి 26(జనసముద్రం) తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ నూతన మార్గదర్శకాలకు అనుగుణంగా, పార్టీ సంస్థాగత పునర్నిర్మాణంలో భాగంగా హనుమకొండ జిల్లాలోని ప్రస్తుత కమిటీలను రద్దు చేస్తున్నట్లు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి తెలిపారు.రాష్ట్ర పార్టీ ఇంచార్జి మీనాక్షి నటరాజన్, టి పి సి సి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ మరియు ఇంచార్జి సెక్రటరీ విశ్వనాథన్ పెరుమాళ్ ఆదేశాల మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ ఆదేశాల ప్రకారం హనుమకొండ జిల్లా పరిధిలోని జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యవర్గం, బ్లాక్ కాంగ్రెస్ కమిటీలు, మండల కాంగ్రెస్ కమిటీలు, డివిజన్ కమిటీలు, గ్రామ కమిటీలు, బూత్ స్థాయి కమిటీలు,మున్సిపాలిటీలలోని వార్డు కమిటీలు తక్షణమే రద్దు చేయబడ్డాయని పేర్కొన్నారు. పార్టీని క్షేత్రస్థాయి నుంచి మరింత బలోపేతం చేసేందుకు, కార్యకర్తలకు ప్రాధాన్యత కల్పిస్తూ త్వరలోనే నూతన కమిటీలను ప్రకటించనున్నట్లు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి తెలిపారు. పార్టీ క్రమశిక్షణకు కట్టుబడి, కొత్త కమిటీల ఏర్పాటుకు అందరూ సహకరించాలని కోరారు.

# భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దేవస్థానం ఫెస్టివల్ కమిటీ నియామకం.

జన సముద్రం న్యూస్ మార్చి 26 బ్యూరో చీఫ్ టెంపుల్ టౌన్ భద్రాచలం.

భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దేవస్థానంలో శ్రీరామనవమి, పట్టాభిషేకం ఉత్సవాలు జరుగుతున్న సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం 14 మంది సభ్యులతో ఉత్సవ కమిటీ నియమించడం జరిగింది. ఉత్సవాలలో భక్తుల సౌకర్యాల కొరకు ఈ కమిటీ పని చేయాల్సి ఉంటుంది. సుమారు 14 సంవత్సరాలుగా భద్రాచలం రామాలయానికి ధర్మకర్తల మండలి వియామకం జరుగలేదు ఈ కారణంగా భద్రాచలం రామాలయంలో కేవలం కొద్దిమంది పెత్తనం సాగడంతో ఇష్టారాజ్యం భరతుడిపట్టంగా రామాలయం నిర్వహణ జరుగు తోంది. ఈ మధ్యనే కార్యనిర్వహణాధికారిగా బాధ్యతలు స్వీకరించిన దామోదర్ రావు దేవాలయ నిర్వహణను ఒక దారికి తెస్తున్నారు. సుమారు 14 ఏళ్లుగా ధర్మకర్తల నియామకం జరుగక పోవడంతోసీతారాము ల గోత్ర ప్రవరలు మార్చి సీతారాములకళ్యాణం ఇతర పూజాదికాలు నిర్వహిస్తుండడంతో అడిగే నాథుడు లేక లక్షలాదిమంది రామభక్తులు ఆవేదన చెందుతున్నారు.

26.3.2026 నుండి 29.3.2026 వరకు కేవలం 4 నాలుగు రోజులు ఉత్సవ కమిటీ గా ఏర్పడ్డ ఈ సభ్యులు సీతారాముల కళ్యాణం నిజమైన గోత్ర ప్రవరలతో జరిపిస్తారని భక్తులు కోరుతున్నారు.

### ఉత్సవ కమిటీ సభ్యులు

1 దొడ్డిపట్ల. కోటేశ్వరరావు
2 పోతు రెడ్డి. వెంకటేశ్వర రెడ్డి
3 గంగారపు. శ్రీనివాస రావు
4 చావా. లక్ష్మీనారాయణ
5 నాగేంద్ర కుమార్, టి
6 మిట్టపల్లి. నాగేశ్వరరావు
7 పూజారి. సురేందర్
8 బండి. శ్రీనివాసరెడ్డి
9 దోసపాటి. చంద్రశేఖర్
10 రంగా. జనార్దన్ రావు
11 మారసు. రాము
12 దండా. సత్యనారాయణ
13 భానోత్. బాలు నాయక్
14 కన్నా. మహేష్ కుమార్

పై 14 మంది పదవీ కాల పరిమితి మార్చి 26 నుండి 29వ తేదీ వరకు4 రోజులు మాత్రమే ఉండును.

# శ్రీరామ నవమి శుభాకాంక్షలు తెలిపిన ఎల్కతుర్తి పోలీస్

- సీఐ పులి రమేష్, ఎస్ఐ ఏ ప్రవీణ్ కుమార్



ఎల్కతుర్తి, మార్చి 26 (జనసముద్రం) హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండల ప్రజలందరికీ శ్రీరామ నవమి పర్వదినాన్ని పురస్కరించుకొని ఎల్కతుర్తి పోలీసు శాఖ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపింది. మార్చి 27 శుక్రవారం జరగనున్న ఈపర్వదినం సందర్భంగా సీఐ పులి రమేష్, ఎస్ఐ ప్రవీణ్ కుమార్ మరియు పోలీసు సిబ్బంది ప్రజలకు ప్రత్యేక సందేశాన్ని అందించారు. ఈ సందర్భంగా సీఐ పులి రమేష్ మాట్లాడుతూ, శ్రీరామ నవమి ప్రతి ఇంట్లో ఆనందం, శాంతి, ఐక్యతను నింపాలని ఆకాంక్షించారు.ప్రజలందరూ సుఖసంతోషాలతో జీవించాలని, సమాజంలో శాంతి భద్రతలు నెలకొనాలని కోరారు. శ్రీరాముడు ఆచరించిన సత్యం, ధర్మం, న్యాయం వంటి విలువలను ప్రతి ఒక్కరూ తమ జీవితాల్లో అనుసరించాలని సూచించారు.మండలంలోని దేవాలయాల్లో నిర్వహించే శ్రీ సీతారామ కళ్యాణ మహోత్సవాల సందర్భంగా ప్రజలు పరస్పర సహకారంతో, నియమ నిబంధనలు పాటిస్తూ పండుగను ఘనంగా జరుపుకోవాలని పోలీసు అధికారులు సూచించారు. వేడుకల సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా అప్రమత్తంగా ఉండాలని, శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసులకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.అలాగే యువత మరియు విద్యార్థులు తప్పుదారి పడకుండా, పందాలు, గందరగోళాలకు దూరంగా ఉండి భక్తి భావంతో పండుగను జరుపుకోవాలని సూచించారు. సమాజంలో మంచి విలువలను పెంపొందించేలా పండుగలను వినియోగించుకోవాలని తెలిపారు.

పండుగ సందర్భంగా ఎల్కతుర్తి మండలంలో పోలీసు శాఖ ప్రత్యేక బందోబస్తు ఏర్పాట్లు చేపట్టినట్లు అధికారులు వెల్లడించారు.ముఖ్యంగా దేవాలయాలు, ప్రధాన కూడళ్ల వద్ద భద్రతా చర్యలు పెంచినట్లు తెలిపారు. ప్రజలు ఎటువంటి సమస్యలు ఎదురైనా సమీప పోలీసులను సంప్రదించాలని సూచించారు.చివరిగా, ఎల్కతుర్తి పోలీసు శాఖ తరపున మరోసారి మండల ప్రజలందరికీ శ్రీరామ నవమి శుభాకాంక్షలు తెలియజేస్తూ, పండుగను సుఖశాంతులతో, దైవ భావ వాతావరణంలో జరుపుకోవాలని కోరారు.

# శ్రీరామ నవమి సందర్భంగా శుభాకాంక్షలు తెలిపిన ధూప దీప నైవేద్య సంఘం మండల అధ్యక్షులు

- శ్రీ పశుపతినాథ్ దేవస్థానం అర్చకులు సదానిరంజన్ సిద్ధాంతి


ఎల్కతుర్తి, మార్చి 26 (జనసముద్రం) హనుమకొండ మార్చి ఎల్కతుర్తి మండల ప్రజలందరికీ శ్రీరామ నవమి పర్వదినాన్ని పురస్కరించుకుని ధూప దీప నైవేద్య సంఘం ఎల్కతుర్తి మండల అధ్యక్షులు శ్రీ సదానిరంజన్ సిద్ధాంతి హృదయపూర్వక శుభాకాంక్షలు, శుభాశీస్సులు తెలియజేశారు. ఈ పవిత్రమైన పర్వదినం ప్రతి ఇంట్లో ఆనందం, ఐశ్వర్యం, శాంతిని నింపాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, శ్రీ సీతారామస్వామి వారి కళ్యాణ మహోత్సవం భక్తులకు అత్యంత పుణ్యప్రదమైందని, ఈ వేడుకలో పాల్గొనడం ద్వారా ఆధ్యాత్మిక ఆనందాన్ని పొందవచ్చని తెలిపారు.మండలంలోని వల్లభాపురం గ్రామంలో ఉన్న



శ్రీ పశుపతినాథ్ దేవస్థానం లో శ్రీ సీతారామస్వామి వారి కళ్యాణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమం మార్చి 27, 2026 శుక్రవారం ఉదయం 11:15 గంటలకు ఆలయ అర్చకులు శ్రీ సదానిరంజన్ సిద్ధాంతి ఆధ్వర్యంలో, ఆలయ కమిటీ సభ్యులు మరియు గ్రామస్థుల సహకారంతో అంగరంగ వైభవంగా జరగనుందనితెలిపారు.ఈ పుణ్యకార్యక్రమంలో మండలంలోని భక్తులందరూ అధిక సంఖ్యలో పాల్గొని కళ్యాణాన్ని దర్శించుకోవాలని, అనంతరం తీర్థ ప్రసాదాలు స్వీకరించి స్వామివారి కృపకు పాత్రులు కావాలని ఆయన కోరారు.శ్రీరామ నవమి పర్వదినం మన సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించే గొప్ప పండుగగా నిలిచిందని, ఈ సందర్భంగా ప్రతి ఒక్కరూ భక్తి భావంతో పూజా కార్యక్రమాల్లో పాల్గొని ధర్మం, సత్యం, న్యాయం వంటి విలువలను జీవితంలో ఆచరించాలని సూచించారు.చివరిగా, మరోసారి మండల ప్రజలందరికీ శ్రీరామ నవమి శుభాకాంక్షలు తెలియజేస్తూ, పండుగను భక్తి శ్రద్ధలతో, ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని శ్రీ సదానిరంజన్ సిద్ధాంతి విజ్ఞప్తి చేశారు.

# స్థానికులకు ఉద్యోగాలలో ప్రాధాన్యత కల్పించాలి -- ప్రభుత్వానికి మెమోరాండం

- స్థానికుల హక్కులు కాపాడాలి -- ఇదే మా డిమాండ్



ఎల్కతుర్తి, మార్చి 26 (జనసముద్రం) స్థానికులకు ఉద్యోగాల్లో ప్రాధాన్యత కల్పించాలని కోరుతూ భవన నిర్మాణ కూలీల సంరక్షణ సంఘం అధ్యక్షులు రెణికుంట్ల సాంబయ్య ప్రభుత్వం దృష్టికి మరోసారి విషయం తీసుకెళ్లారు. ఇప్పటికే హైదరాబాద్ గ్రీవెన్స్ సెల్‌లో ఫిర్యాదు చేసినప్పటికీ స్పందన రాకపోవడంతో, ఈసారి నేరుగా సీఎం కార్యాలయానికి మెమోరాండం సమర్పించారు.వరంగల్, సిద్ధిపేట, కరీంనగర్ హైవేలకు సమీపంలో ఉన్న ఎల్కతుర్తి మండల కేంద్రంలోని ప్రైవేట్ కంపెనీల్లో స్థానిక యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత స్థానికులకు ప్రాధాన్యత ఇవ్వాలని ప్రభుత్వం పలుమార్లు సూచించినప్పటికీ, కొన్ని కంపెనీలు ఇతర రాష్ట్రాలైన ఒడిశా, ఛత్తీస్‌గఢ్, జార్ఖండ్, బీహార్, రాజస్థాన్ ప్రాంతాల నుంచి కార్మికులను తీసుకువస్తున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.ఎల్కతుర్తి మండల పరిధిలోని గ్రానైట్, గ్యాస్, విద్యాసంస్థలకు అనుబంధ ప్రైవేట్ సంస్థల్లో స్థానికులకు అవకాశాలు ఇవ్వడం లేదని ఆరోపించారు. ఐటీఐ, డిప్లొమా, ఇంజనీరింగ్, సాఫ్ట్‌వేర్ వంటి కోర్సులు పూర్తి చేసిన యువత నిరుద్యోగంగా ఉన్నారని తెలిపారు.స్థానికుల అర్హతలకు అనుగుణంగా ఉద్యోగాలు ఇవ్వడం తప్పనిసరి చేయాలని, నిర్లక్ష్యం చేసే ప్రైవేట్ కంపెనీలపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. అవసరమైతే ఇతర రాష్ట్రాల కార్మికుల నియామకాలను తగ్గించి స్థానికులకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.గ్రామీణ అభివృద్ధికి స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడం కీలకమని, ఈ సమస్యపై ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని సాంబయ్య విజ్ఞప్తి చేశారు. "స్థానికుల హక్కులు కాపాడాలి -- ఇదే మా డిమాండ్" అని స్పష్టం చేశారు.

# గురుకుల ప్రవేశంలో డిండి విద్యార్థుల ప్రతిభ

జనసముద్రం న్యూస్ మార్చి 26: డిండి :-

ఇటీవల వెలువడిన గురుకుల ఐదవ తరగతి ప్రవేశ పరీక్ష ఫలితాల్లో నల్లగొండ జిల్లా గుండ్లపల్లి డిండి మండల కేంద్రంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థులు



ప్రవేశ పరీక్షలో ఉత్తీర్ణులై తమ ప్రతిభను కనబరిచారు.ఈ ఫలితాలలో 10 మంది వివిధ పాఠశాలల్లో సీట్లు సాధించారు.స్థానిక ఆర్పిఆర్పి పాఠశాలలో బి.హాసిని,టి.హరిత, కే.స్వాతి,వి.తులసి,పి. ప్రియమణి, ఏ.గ్రీసి,ఎన్.లిఖిత,బీసీ రెసిడెన్షియల్ నాగార్జునసాగర్ లో ఏ.వర్షిత్,దేవరకొండ బీసీ రెసిడెన్షియల్ లో పి.సంధ్య,నాగర్ కర్నూలు జిల్లా మన్ననూరు సోషల్ వెల్ఫేర్ లో పి.శ్రీజ సీట్లు సాధించడం జరిగింది.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు జి. రామారావు మరియు ఉపాధ్యాయ బృందం ఈ సందర్భంగా తమ సంతోషాన్ని వెలుబుచ్చారు.

# వీరనారాయణపుర్‌లో పశువులకు ఎఫ్ఎండీ టీకాలు

- గ్రామ సర్పంచ్ పుల్లూరి శ్రీధర్ రావు ఆధ్వర్యంలో
- పాడి రైతులు విస్తృతంగా పాల్గొన్నారు

ఎల్కతుర్తి మార్చి 26(జనసముద్రం) హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలం వీరనారాయణపుర్ గ్రామంలో గురువారం సర్పంచ్ పుల్లూరి శ్రీధర్ రావు ఆధ్వర్యంలో పశువులకు జాతీయ గాలికుంటు వ్యాధి (ఎఫ్ఎండీ) నివారణ క్లచ్ టీకాల కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలోని వాటర్ ప్లాంట్ వద్ద జరిగిన ఈ కార్యక్రమంలో ఎడ్లు, ఆవులు, గేదెలు, నాలుగు నెలలు నిండిన లేగలు, దూడలకు టీకాలు వేశారు.గ్రామ పాడి రైతులు అధిక సంఖ్యలో పాల్గొని తమ పశువులకు టీకాలు వేయించుకున్నారు. ఈ సందర్భంగా వెటర్నరీ వైద్యులు పశువుల ఆరోగ్య పరిరక్షణపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో వెటర్నరీ వైద్యులు, సిబ్బంది, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ రహదారి 63 విస్తరణలో ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలి,

**•మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,**

జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ భీమవరం మార్చి 26, 2026:

జాతీయ రహదారి 63 విస్తరణలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని మందమర్రి మండలం తిమ్మాపూర్ ప్రాంతంలో ఆర్మూర్ నుండి చంద్రాపూర్ జాతీయ రహదారి 63 పనులను మండల తహసిల్దార్ సతీష్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ అభివృద్ధిలో భాగంగా చేపట్టిన జాతీయ రహదారి63, విస్తరణ పనులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా జరిగే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. అనంతరం మందమర్రి మున్సిపల్ పరిధిలో కొనసాగుతున్న 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం అమలు తీరును




మండల తహసిల్దార్ సతీష్, మున్సిపల్ కమిషనర్ రాజలింగులతో కలిసి పరిశీలించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళికా కార్యక్రమంలో భాగంగా పారిశుధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని, అంతర్గత రహదారులు, మురుగు కాలువలను ఎప్పటికప్పుడు శుభ్రపరచాలని తెలిపారు. ప్రతి రోజు ప్రతి ఇంటి నుండి తడి, పొడి చెత్తలను వేరువేరుగా సేకరించాలని, మున్సిపల్ పరిధిలోని అన్ని వార్డులు శుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం లబ్ధిదారులు ఇండ్ల నిర్మాణ పనులను నిబంధనలకు లోబడి చేపట్టేలా అవగాహన కల్పించాలని, నిర్మాణ పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. మున్సిపల్ పరిధిలోని ఇంటి పన్ను, ఇతర పన్నులను 100 శాతం వసూలు చేసే విధంగా అధికారులు పర్యవేక్షించాలని సూచించారు. మున్సిపల్ పరిధిలోని డంపింగ్ యార్డును సందర్శించి అధికారులకు పలు సూచనలు చేశారు. నివాసాల నుండి సేకరించిన చెత్తలో ఉపయోగకరమైన వాటిని వేరుచేసి సెగ్రిగేషన్ షెడ్ కు తరలించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ పన్నులను 100 శాతం వసూలు చేయాలి,




**•మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య,**

జనసముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ మార్చి 26, 2026:

మున్సిపల్ పరిధిలో పన్నులను 100 శాతం వసూలు చేయాలని మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య అన్నారు. గురువారం జిల్లాలోని క్యాతనపల్లి మున్సిపాలిటీ కార్యాలయాన్ని సందర్శించి మున్సిపల్ కమిషనర్ మారుతీ ప్రసాద్ తో కలిసి పన్నుల వసూలు రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్( స్థానిక సంస్థలు) పి. చంద్రయ్య, మాట్లాడుతూ మున్సిపల్ అభివృద్ధి కొరకు పన్ను వసూలు ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలని, పెండింగ్ లో ఉన్న బకాయిలను త్వరితగతిన వసూలు చేసే విధంగా ప్రత్యేక చర్యలు చేపట్టాలని తెలిపారు. పన్నుల వసూలు లక్ష్యాలను సకాలంలో పూర్తి చేసే విధంగా అధికారులు పర్యవేక్షించాలని తెలిపారు. కార్యాలయానికి వివిధ పనుల నిమిత్తం వచ్చిన ప్రజలతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. ప్రజలు అందించిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరగా పరిష్కరించే విధంగా అధికారులు సమన్వయంతో చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మున్సిపల్ పరిధిలోని ప్రజలకు మెరుగైన సేవలు అందించే విధంగా అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, ప్రతి ఫిర్యాదును ప్రాధాన్యతగా తీసుకోవాలని తెలిపారు. ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళికా కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు చేయాలని, పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. వేసవికాలం అయినందున ప్రజలకు త్రాగునీటి ఇబ్బందులు లేకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. ఇందిరమ్మ ఇండ్ల పథకంలో లబ్ధిదారులు నిబంధనల ప్రకారం త్వరగా ఇల్లు నిర్మించుకునేలా అధికారులు అవగాహన కల్పించి నిర్మాణ పనులను వేగవంతం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# పినపాకలో మద్యం మాఫియా పంజా..!

**•గ్రామాలపై గట్టి పట్టు....!**
**•బెల్ట్ షాపుల సిండికేట్ దందా ఉధృతి.**
**•వైన్ షాపుల్లో లేని బ్రాండ్లు బెల్ట్ షాపుల్లో అందుబాటులో**
**•అధిక ధరలతో మందుబాబులపై దోపిడీ**
**•గుడి, బడి తేడా లేకుండా విస్తరిస్తున్న అక్రమ విక్రయాలు**
**•ఎక్సైజ్ శాఖ నిర్లక్ష్యం... పోలీసులపై పెరుగుతున్న ఒత్తిడి...**

జనసముద్రం న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్టాఫ్ రిపోర్టర్:

పినపాక నియోజకవర్గంలో మద్యం మాఫియా విస్తృతి రోజురోజుకూ పెరుగుతూ, బెల్ట్ షాపుల పేరిట అక్రమ సిండికేట్ దందా బలంగా కొనసాగుతోంది. అధికారిక వైన్ షాపుల్లో దొరకని అనేక రకాల బ్రాండ్లు బెల్ట్ షాపుల్లో




సులభంగా లభించడం గమనార్హం. ఇది మాఫియా నెట్వర్క్ ఎంత బలంగా పనిచేస్తుందో తెలియజేస్తోంది.

అధిక ధరలకు మద్యం విక్రయిస్తూ మందుబాబుల జేబులకు భారీగా చిల్లు పెడుతున్నారు. ప్రభుత్వం నిర్ణయించిన ధరలను పూర్తిగా పక్కన పెట్టి, ఇష్టారాజ్యంగా ధరలు వసూలు చేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

గుడులు, పాఠశాలలు వంటి ప్రాధాన్య ప్రాంతాలు కూడా మినహాయింపు కాకుండా బెల్ట్ షాపులు విస్తరిస్తుండటం స్థానికులను తీవ్ర ఆందోళనకు గురిచేస్తోంది. గ్రామాల్లో ఎక్కడపడితే అక్కడ మద్యం దొరకడంతో శాంతి భద్రతలు క్షీణిస్తున్నాయి.

యువతలో మద్యానికి అలవాటు పెరుగుతూ, పెదదోవ పట్టే పరిస్థితులు నెలకొన్నాయి. అనేక కుటుంబాలు ఈ మద్యపు అలవాట్ల వల్ల చిన్నాభిన్నమవుతున్నాయి. కుటుంబ కలహాలు, గొడవలు, హింసాత్మక ఘటనలు పెరుగుతున్నాయని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఇక మద్యం మాఫియా కార్యకలాపాలు పోలీసులకు సవాల్‌గా మారాయి. ఎక్సైజ్ అధికారుల పర్యవేక్షణ లోపం, కొందరు వ్యాపారులు ఇచ్చే మామూలు మత్తులో అధికారులు నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నారనే ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి.

గ్రామాల్లో పెరుగుతున్న అశాంతి, గొడవలకు ఈ అక్రమ మద్యం దందానే ప్రధాన కారణమని ప్రజలు చెబుతున్నారు. వెంటనే కఠిన చర్యలు తీసుకుని మద్యం మాఫియాను అరికట్టాలని, బెల్ట్ షాపులను పూర్తిగా మూసివేయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. అక్రమంగా అనుమతులు ఇచ్చిన అధికారులపై విచారణ జరిపి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. పల్లెల్లో విచ్చలవిడిగా విస్తరించిన ఈ బెల్ట్ షాపుల నుంచి విముక్తి కల్పించాలని ప్రభుత్వాన్ని వేడుకుంటున్నారు.

## కరకగూడెం మండల ఎన్సీపీ ఎన్వైసీ అధ్యక్షునిగా కొమరం . రవీందర్ నియామకం .



**•భారీ స్థాయిలో గిరిజనుల జాయినింగ్‌కు సిద్ధం.**

జనసముద్రం న్యూస్ మార్చ్ 26 బ్యూరో చీఫ్ ఉమ్మడి ఖమ్మం జిల్లా

ఎన్సీపీ పార్టీ -- ఎన్డీఏ మహాకూటమి ఎన్వైసీ ఆధ్వర్యంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కరకగూడెం మండలానికి చెందిన కరకగూడెం మండల ఎన్సీపీ ఎన్వైసీ అధ్యక్షుడిగా కొమరం రవీందర్ కి నియామక పత్రాలు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని తిరువూరు, కంచికచర్ల, నందిగామ నియోజకవర్గాలకు సంబంధించిన నాయకులకు కూడా నియామక పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు, నేషనల్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్ మరియు ఆంధ్రప్రదేశ్ ఔ ఒడిశా రాష్ట్రాల ఇన్‌చార్జ్ అయిన మద్దిశెట్టి సామేలు మాట్లాడుతూ, రాబోయే నెల 10వ తేదీన ఎన్సీపీ పార్టీ ఎన్వైసీ ఆధ్వర్యంలో సుమారు 5,000 మంది గిరిజన శివశక్తుల పూజారులు పార్టీలో చేరనున్నారని




తెలిపారు. ఈ భారీ జాయినింగ్ కార్యక్రమానికి ఎన్సీపీ పార్టీ జాతీయ నాయకత్వాన్ని ఆహ్వానిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. పార్టీ విస్తరణలో భాగంగా గిరిజన ప్రాంతాల్లో ఎన్సీపీ పార్టీని మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

# పారిశుధ్య పనులపై ప్రత్యేక దృష్టి,

**•మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య,**
**•మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ డి. మధుకర్,**

జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ మార్చి 26, 2026:

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో పారిశుధ్య పనులపై ప్రత్యేక దృష్టి సారించడం జరుగుతుందని మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య అన్నారు. గురువారం మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని డివిజన్ 1 రాజీవ్ నగర్ లో మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అన్వేష్, మేయర్ ధర్ని మధుకర్, డిప్యూటీ మేయర్ సల్లా రమ్య, అధికారులతో




కలిసి పారిశుధ్యం, అభివృద్ధి పనుల నిర్వహణను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ పి. చంద్రయ్య, మాట్లాడుతూ 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించడం జరుగుతుందని తెలిపారు. ప్రతి ఇంటి నుండి ప్రతి రోజు చెత్తను సేకరించి డంపింగ్ యార్డ్ కు తరలించాలని, అంతర్గత రహదారులు, మురుగు కాలువలను ఎప్పటికప్పుడు శుభ్రపరచాలని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు నిబంధనలకు లోబడి త్వరగా ఇల్లు నిర్మించుకునేలా అధికారులు పర్యవేక్షించాలని తెలిపారు. ఇండ్ల నిర్మాణాలు నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలని, పనుల పురోగతిని ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు. మురుగు కాలువ సమస్య, పట్టణ ఆరోగ్య ఉప కేంద్రంలో నెలకొన్న సమస్యలు, ఇంటి పైనుండి విద్యుత్ తీగలు వెళ్లడంతో నిర్మాణ పనులకు ఆటంకం కలుగుతుందని ప్రజలు జిల్లా అదనపు కలెక్టర్ దృష్టికి తీసుకురాగా సత్వరమే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. ప్రజలకు త్రాగునీరు, వీధి దీపాలు, మౌలిక సదుపాయాల కల్పనపై అధికారులు తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా కంటి ఆపరేషన్ల బ్రోచర్ విడుదల

**•ఒకే సంవత్సరంలో 1628 కంటి ఆపరేషన్లు -- ఆప్తాల్మిక్ ఆఫీసర్ జి. సంజీవరావు సేవలకు ప్రశంసలు**

జనసముద్రం న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్టాఫ్ రిపోర్టర్:



హైదరాబాద్ సచివాలయంలో గురువారం మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఛాంబర్‌లో కంటి ఆపరేషన్లపై ప్రత్యేక బ్రోచర్ విడుదల కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఆప్తాల్మిక్ ఆఫీసర్ జి. సంజీవరావు నిర్వహించారు. ఖమ్మం జిల్లా కామేపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుండి మణుగూరు ఏరియా హాస్పిటల్‌కు డిప్యూటేషన్‌పై వచ్చిన ఆయన, మంత్రి సిఫారసుతో విస్తృత స్థాయిలో కంటి శస్త్రచికిత్సలు నిర్వహించారు. ఒకే సంవత్సరంలో 1628 మంది రోగులకు విజయవంతంగా కంటి ఆపరేషన్లు నిర్వహించడం విశేషం. ఈ కార్యక్రమానికి ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ భద్రాచలం, పుష్పగిరి కంటి ఆసుపత్రి, అలాగే Directorate of Secondary Health డైరెక్టరేట్ ఆఫ్ సెకండరీ హెల్త్ సంపూర్ణ సహకారం అందించాయి. అదేవిధంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డీఎంహెచ్ఓ డిసిహెచ్ఎస్ డాక్టర్ రవిబాబు మద్దతుతో ఈ సేవా కార్యక్రమం విజయవంతమైంది.

## బాలసదనం నిర్మాణ పనులను వేగవంతం చేయాలి,

**•మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,**

జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ మార్చి 26, 2026 :




బాలసదనం భవన నిర్మాణ పనులను వేగవంతం చేయాలని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని నస్పూర్ మండల కేంద్రంలో చేపట్టిన బాలసదనం భవన నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో 1 కోటి 34 లక్షల రూపాయల మిషన్ వాత్సల్య అంచనా నిధులతో బాలసదనం భవన నిర్మాణ పనులు చేపట్టడం జరిగిందని, పనులు త్వరగా పూర్తిచేసేలా అధికారులు పర్యవేక్షించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వన్య ప్రాణుల దాహార్తి కోసం నీటివసతి ఏర్పాటు

**-చొరవ తీసుకున్న టీజీ ఎఫ్ డీసీ**

**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ మార్చి 26 :**
వేసవి ఎండలు మండి పోతున్న ఈ వేసవిలో అడవులు, ప్లాంటేషన్ లలో సంచరించే వన్య ప్రాణుల దాహం తీర్చ డానికి తెలంగాణా అటవీ అభివృద్ధి సంస్థ (టీజీ ఎఫ్ డీసీ ) ఆధ్వర్యంలో నీరు నిల్వ ఉండేలా వసతి సౌకర్యం ఏర్పాటు చేశారు. ..వివరాల్లోకి వెళ్తే మంచిర్యాల రేంజ్ పరిధిలోని జైపూర్ మండలం ముదికుంట అటవీప్రాంతం లో టీజీ ఎఫ్ డీసీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్లాంటేషన్ లలో ఒక కాలువ లో ఒక చోట నీటి ఊటను ప్లాంటేషన్ వాచర్ శంకర్ గమనించారు. ఈ సమాచారం తెలిసిన వెంటనే టీజీ



ఎఫ్ డీసీ మంచిర్యాల రేంజ్ ప్లాంటేషన్ మేనేజర్ గోగు సురేష్ కుమార్ దీనికి ఒక కార్య రూపం దాల్చారు. గురువారం ప్లాంటేషన్ వాచర్ శంకర్, కొంత మంది కూలీల సహాయం తో జంతువులు తాగడానికి వీలుగా నీటి ఊట నీరు వృధాగా పోకుండా కొంత మేరకు మట్టి పూడిక తీయించి అడ్డు కట్ట వేయడం తో నీరు నిల్వ గా



ఆగిపోయింది. ఈ సందర్భంగా ప్లాంటేషన్ మేనేజర్ సురేష్ కుమార్ మాట్లాడుతూ మూగ జీవాలైన వన్య ప్రాణులు వేసవిలో తాగు నీరు దొరకక చాలా ఇబ్బందులు పడుతుంటాయని, వాటి దాహర్తి తీర్చడం కోసం చిరు ప్రయత్నం చేసినట్లు తెలిపారు.

# చెన్నూర్ పట్టణ పోలీసుల ఆధ్వర్యంలో"చలివేంద్రం"ప్రారంభం,

**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ మార్చి 26:**
వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని చెన్నూర్ పట్టణ పోలీస్ ఆధ్వర్యంలో చెన్నూర్ గాంధీ చౌక్ లో ఏర్పాటుచేసిన చలివేంద్రం కేంద్రాన్ని గురువారం రోజున మంచిర్యాల డిసిపి ఏ. భాస్కర్, (ఐపీఎస్) జైపూర్ ఎసిపి ఆరే వెంకటేశ్వర్లు, ప్రారంభించారు, మంచిర్యాల డిసిపి ఏ. భాస్కర్, (ఐపీఎస్) మాట్లాడుతూ వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకుని చెన్నూర్ పట్టణ




పోలీసులు మంచి కార్యక్రమాన్ని చేపట్టినట్లు, ప్రజలకు ఎల్లప్పుడూ అండగా పోలీస్ శాఖ ఉంటుందని, పోలీస్ శాఖ ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందని అన్నారు, జైపూర్ ఎసిపి ఆరే. వెంకటేశ్వర్లు, మాట్లాడుతూ చెన్నూర్ నియోజకవర్గం కేంద్రంగా ఉండడం చేత అనేకమంది ప్రజలు చెన్నూరు పట్టణానికి వివిధ పనుల నిమిత్తం వస్తుంటారని, వేసవికాలంలో త్రాగునీరు అనేది చాలా ముఖ్యమైనదని, దానిని దృష్టిలో పెట్టుకొని చలివేంద్రం ఏర్పాటు చేసినట్టు, అన్నారు, ఈ కార్యక్రమంలో చెన్నూర్ పట్టణ సిఐ బన్సీలాల్, ఎస్సై లు శ్యాం పటేల్, సుబ్బారావు, పాల్గొన్నారు

# ప్రజల దాహం తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు..

**•రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన సర్పంచ్ పోలేబోయిన సుజాత , ఉప సర్పంచ్ బుడగం రాము,సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్.**

**జనసముద్రం న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్టాఫ్ రిపోర్టర్:**
కరకగూడెం మండలం, కరకగూడెం గ్రామపంచాయతీ పరిధిలోని మెయిన్ సెంటర్లో వేసవికాలం ప్రారంభమవడంతో ప్రజలు, ప్రయాణికులు దాహంతో



ఇబ్బంది పడకుండా ఉండేందుకు గురువారం చలివేంద్రం ఏర్పాటు చేసి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన సర్పంచ్ పోలేబోయిన సుజాత, ఉప సర్పంచ్ బుడగం రాము మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,
వేసవిలో పెరుగుతున్న ఉష్ణోగ్రతలను దృష్టిలో పెట్టుకుని ప్రజలకు, ముఖ్యంగా ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా త్రాగునీరు అందుబాటులో ఉండేలా ఈ చలివేంద్రాన్ని ఏర్పాటు చేశామని,ప్రజల అవసరాలను గుర్తించి ఇలాంటి సేవా కార్యక్రమాలను కొనసాగించడం మా బాధ్యతగా భావిస్తున్నాము.. ఈ సౌకర్యాన్ని అందరూ వినియోగించుకోవాలని కోరుకుంటున్నాము" అని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు జలగం కృష్ణ , స్థానిక ప్రజలు, వ్యాపారస్తులు , గ్రామస్తులు మహిళలు, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక పనులు పకడ్బందీగా చేపట్టాలి,

**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ మార్చి 26:**
రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన -ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణ ను పకడ్బందీగా అమలు చేయాలని జైపూర్ మండల పంచాయతీ అధికారి శ్రీపతి బాపూరావు అన్నారు, గురువారం రోజున జైపూర్ , పెగడపల్లి, గ్రామాల్లో చేపడుతున్న పనులను పరిశీలించారు, జైపూర్ మండల పంచాయతీ అధికారి శ్రీపతి బాపురావు మాట్లాడుతూ, గ్రామాల్లో మురుగు కాల్వలను శుభ్రం చేయించాలని, 100% పన్నులను మార్చి 31 లోగా వసూలు చేయాలని, డ్రైన్, ఎండ్ ఇంకుడు గుంతలను ప్రతిపాదించాలని, సూచించారు, వారి వెంట జైపూర్



సర్పంచ్ కూన భాస్కర్, పెగడపల్లి సర్పంచ్ రామగిరి రాము, జైపూర్ పంచాయతీ కార్యదర్శి బి. ఉదయ్ కుమార్, పెగడపల్లి పంచాయతీ కార్యదర్శి శ్రీవాణి



ఉన్నారు

## భీమారం పోలీస్ స్టేషన్ ను సందర్శించిన మంచిర్యాల డిసిపి ఏ. భాస్కర్, (ఐపీఎస్)

**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ మార్చి 26:**



భీమారం మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ ను గురువారం రోజున మంచిర్యాల డిసిపి ఏ. భాస్కర్, (ఐపీఎస్), జైపూర్ ఎసిపి ఆరే వెంకటేశ్వర్లు, జైపూర్ సీఐ కె. నవీన్ కుమార్ సందర్శించారు, మంచిర్యాల డిసిపి ఏ. భాస్కర్, (ఐపీఎస్) భీమారం పోలీస్ స్టేషన్ సందర్శనలో భాగంగా పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించడంతోపాటు, స్టేషన్ భౌగోళిక పరిస్థితులు, పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదవుతున్న కేసులు, పోలీస్ సిబ్బంది పనితీరు, సమస్యాత్మక గ్రామాలలో పోలీసులు తీసుకుంటున్న చర్యలు, గంజాయి, అక్రమ మద్యం, చట్ట వ్యతిరేక కార్యకలాపాలపై ఎప్పటికప్పుడు, చర్యలు తీసుకోవాలని, పోలీస్ స్టేషన్లో రికార్డులు పకడ్బందీగా నిర్వహించాలని, పోలీస్ స్టేషన్ పరిధిలోని మారుమూల ప్రాంతాలపై ప్రత్యేక నిఘా ఉంచాలని సూచించారు, వారి వెంట భీమారం ఎస్సై ఏ. రాజేందర్, పోలీస్ సిబ్బంది ఉన్నారు

## వీరనారాయణపుర్‌లో పశువులకు ఎఫ్ఎండీ టీకాలు

**•గ్రామ సర్పంచ్ పుల్లూరి శ్రీధర్ రావు ఆధ్వర్యంలో**

**•పాడి రైతులు విస్తృతంగా పాల్గొన్నారు**

**ఎల్కతుర్తి మార్చి 26**

**(జనసముద్రం)**
హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలం వీరనారాయణపుర్ గ్రామంలో గురువారం సర్పంచ్ పుల్లూరి శ్రీధర్ రావు ఆధ్వర్యంలో పశు వులకు జాతీయ గాలికుంటు వ్యాధి





(ఎఫ్ఎండీ) నివారణ క్లచ్ టీకాల కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలోని వాటర్ ప్లాంట్ వద్ద జరిగిన ఈ కార్యక్రమంలో ఎడ్లు, ఆవులు, గేదెలు, నాలుగు నెలలు నిండిన లేగలు, దూడలకు టీకాలు వేశారు.గ్రామ పాడి రైతులు అధిక సంఖ్యలో పాల్గొని తమ పశువులకు టీకాలు వేయించుకున్నారు. ఈ సందర్భంగా వెటర్నరీ వైద్యులు పశువుల ఆరోగ్య పరిరక్షణపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో వెటర్నరీ వైద్యులు, సిబ్బంది, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# శాసనసభ్యులకు క్రీడా పోటీలు

**28 29 తేదీల్లో రెండ్రోజుల పాటు నిర్వహణ**

**మంత్రులు జూపల్లి, వాకిటి శ్రీహరి వెల్లడి**

రాష్ట్రంలో విద్యార్థులు యువకులు అన్ని వర్గాలకు క్రీడల ప్రాముఖ్యత తెలియజేసే విధంగా శాసన సభ్యుల క్రీడోత్సవాలు నిర్వహించబోతున్నామని రాష్ట్ర మంత్రులు జూపల్లి కృష్ణారావు, వాకిటి శ్రీహరి లు తెలిపారు. ఈనెల 28 29 తేదీల్లో జరగబోయే శాసనసభ్యులు శాసనమండలి సభ్యుల క్రీడా పోటీలు మొదటి ఎడిషన్ లెజిస్టేటర్ స్పోర్ట్స్ మిాట్ 2026 నిర్వహణ సన్నాహక సమావేశం అసెంబ్లీలోని కమిటీ హాల్లో జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, అనునిత్యం రాజకీయాల్లో బిజీ ఉండే శాసన సభ్యులు శాసనమండలి సభ్యులకు ఈ క్రీడా పోటీలు ఉల్లాసాన్ని ఉత్సాహాన్ని ఇవ్వడమే కాకుండా రాష్ట్ర ప్రజల్లో క్రీడా స్ఫూర్తిని క్రీడల పట్ల అవగాహన కలిగించేందుకు ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించబోతున్నామని వారు తెలిపారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఈ పోటీలు మొట్టమొదటి సారిగా నిర్వహించబోతున్నామని, పార్టీలబేధ భావాలు పక్కనపెట్టి శాసనసభ్యులు అందరూ ఈ క్రీడల్లో పాల్గొన్న పోతున్నారని వారు తెలిపారు. రాష్ట్రంలో అన్ని వర్గాల వారికి వయసుల వారికి క్రీడల పట్ల అవగాహన కల్పించేందుకు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని వారు తెలిపారు.ఇందుకోసం శాసనసభ సచివాలయము తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ మరియు రాష్ట్ర సాంస్కృతిక శాఖ తోపాటు వివిధ శాఖల సమన్వయంతో శాసనసభ్యులకు వివిధ క్రీడాంశాల్లో పోటీలు మరియు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించబోతున్నామని తెలిపారు. ఈ సమీక్షా సమావేశంలో శాసనమండలి విప్ అద్దంకి దయాకర్ శాసనసభ్యులు ఎమ్మెస్ రాజ్ ఠాకూర్ యశస్విని రెడ్డి , పాల్వాయి హరీష్ రావు, శాసనమండలి సభ్యులు తాత మధుసూదన్ రావు భాను ప్రసాద్ రావు, స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనారెడ్డి, స్పోర్ట్స్ అథారిటీ ఎండి డాక్టర్ సోనీ బాలాదేవి శాసనమండలి కార్యదర్శి నరసింహచార్యులు శాసనసభ కార్యదర్శి ఆర్ తిరుపతి వివిధ క్రీడా వివిధ శాఖల అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. మొదటి ఎడిషన్ లెజిస్టేటర్ స్పోర్ట్స్ మిాట్ 2026 ప్రారంభ వేడుకలు ఎల్బీ స్టేడియంలో 28వ తేదీ మధ్యాహ్నం మూడున్నర గంటలకు ప్రారంభమవుతాయని సీఎం రేవంత్ రెడ్డి శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి తోపాటు ఉభయ సభల వివిధ పక్ష నేతలు విప్ లు అన్ని పార్టీల శాసనసభ్యులు శాసనమండలి సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొనబోతున్నారు.

# మార్కాపురం బస్సు ఘటనపై

**మంత్రి పొంగులేటి విచారం**

ఆంధ్రప్రదేశ్‌లోని మార్కాపురం జిల్లా పరకాల క్వారీ సమీపంలో టిప్పర్‌ను ఢీకొని జరిగిన ఘోర రోడ్డు ప్రమాదం అత్యంత బాధాకరం అని పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. ప్రమాదంలో బస్సు అగ్నికి ఆహుతి కావడంతో పలువురు ప్రయాణికులు



ప్రాణాలు కోల్పోవడం, మరికొందరు తీవ్రంగా గాయపడటం మనసును తీవ్రంగా కలచివేసింది. విషాద ఘటనలో మృతుల కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాను. బాధిత కుటుంబాలకు ధైర్యం చేకూరాలని ప్రార్థిస్తున్నాను. గాయపడిన వారికి అత్యవసర మెరుగైన వైద్యం అందించేందుకు ఏపీ ప్రభుత్వం సత్వర చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

# ఆన్‌లైన్ గేమింగ్, బెట్టింగ్ పేరుతో మోసాలు.. నిందితుల అరెస్టు





హైదరాబాద్: ఆన్‌లైన్ గేమింగ్, బెట్టింగ్ పేరుతో మోసాలకు పాల్పడుతున్న ముఠాను హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు అరెస్టు చేశారు. రాజేశ్ వెంకట్ రామన్, అభిషేక్, విలియమ్స్, మన్మీత్ శర్మ ముఠాగా ఏర్పడి రూ.26 కోట్ల మేర అక్రమ లాలాదేవీలు జరిపినట్లు పోలీసులు గుర్తించారు. జశ్రీశింవశ ాఖుఎ,ఏతీబర్శ్రీఎ ాఖుఎ, ాూఎఎబశ్రీ ాఖుఎ పేర్లతో నకిలీ పేమెంట్ గేట్‌వేలను నిందితులు తయారు చేసినట్లు విచారణలో వెల్లడైంది. యూపీఐ, ఐఎంపీఎస్ కార్డ్ ట్రాన్సాక్షన్‌ల ద్వారా డబ్బులు మళ్లించినట్లు పోలీసులు విచారణలో తేల్చారు. ప్రతి లావాదేవీపై 2 శాతం నుంచి 5శాతం వరకు కమిషన్ వసూలు చేసినట్లు గుర్తించారు. ఫేక్ కంపెనీల పేర్లతో మ్యూల్ ఖాతాలు సృష్టించి, నగదు లావాదేవీలు జరిపినట్లు గుర్తించారు. సూర్యోదయ బ్యాంక్ ద్వారా పేమెంట్ గేట్‌వే సేవలు వినియోగించినట్లు ఆధారాలు సేకరించారు. నిందితుల నుంచి 4 ల్యాప్‌టాప్‌లు, 6 మొబైల్స్, 9 చెక్‌బుక్‌లు, రూ.6.5 లక్షల నగదు స్వాధీనం చేసుకున్నారు. పరారీలో ఉన్న మరికొంత మంది నిందితుల కోసం పోలీసులు గాలిస్తున్నారు.

## ఆర్ఆర్ఆర్ దక్షిణ భాగం డీపీఆర్‌కు చర్యలు.. కోమటిరెడ్డికి నితిన్ గడ్కరీ లేఖ

హైదరాబాద్: ఆర్ఆర్ఆర్ దక్షిణ భాగంపై కేంద్రం వైపు నుంచి మరో ముందడుగు పడింది. దక్షిణ భాగానికి డీపీఆర్ దిశగా చర్యలు తీసుకుంటున్నట్లు కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ వెల్లడించారు. మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డికి రాసిన లేఖలో ఈమేరకు పేర్కొన్నారు. డీపీఆర్ తయారీకి చర్యలు చేపట్టినట్లు.. ఇందుకు కన్సల్టెన్సీని అపాయింట్ చేసినట్లు తెలిపారు. నితిన్ గడ్కరీ లేఖ పట్ల కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. నార్త్ పార్ట్ ఇప్పటికే మంజూరైై.. టెండర్ దశలో ఉందని చెప్పారు. సౌత్ పార్ట్ పట్ల కూడా

# ఐపీఎల్ పూర్తి షెడ్యూల్ విడుదల





ఐపీఎల్ 2026 సీజన్‌కు సంబంధించి పూర్తి షెడ్యూల్‌ను భారత క్రికెట్ నియంత్రణ మండలి(బీసీసీఐ) ప్రకటించింది. ఐదు రాష్ట్రాల ఎన్నికల నేపథ్యంలో ఇప్పటి వరకు 20 మ్యాచ్‌లతో కూడిన తొలి దశ షెడ్యూల్‌ను మాత్రమే ప్రకటించిన బీసీసీఐ.. గురువారం మిగిలిన 50 మ్యాచ్‌ల వివరాలను వెల్లడించింది. మార్చి 28 నుంచి మే 24 వరకు లీగ్ మ్యాచ్‌లు జరగనుండగా.. మే 31న జరిగే ఫైనల్ మ్యాచ్‌తో ఈ సీజన్‌కు తెరపడనుంది. అయితే ప్లేఆఫ్స్ వేదికలను ఇంకా ఖరారు చేయలేదు.సెకండాఫ్ షెడ్యూల్‌లో 12 వేదికల్లో మొత్తం 50 మ్యాచ్‌లు జరగనుండగా.. ఇందులో 8 డబుల్ హెడర్స్ ఉన్నాయి. డబుల్ హెడర్స్ ఉన్న రోజున మధ్యాహ్నం 3:30 గంటలకు ఒక మ్యాచ్, రాత్రి 7:30 గంటలకు రెండో మ్యాచ్ మొదలవుతుంది.సెకండాఫ్ షెడ్యూల్‌లో తొలి మ్యాచ్ ఏప్రిల్ 13న సన్‌రైజర్స్ హైదరాబాద్, రాజస్థాన్ రాయల్స్ మధ్య జరగనుంది. మొత్తంగా హైదరాబాద్, బెంగళూరు, ముంబై, చెన్నై, కోల్‌కతా, ఢిల్లీ, అహ్మదాబాద్, లక్నో, జైపూర్, ధర్మశాల, న్యూ చండీగఢ్, రాయ్‌పూర్ వేదికల్లో ఐపీఎల్ 2026 మ్యాచ్‌లు జరగనున్నాయి. సెకండాఫ్ షెడ్యూల్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ మొత్తం 10 మ్యాచ్‌లు ఆడనుంది. ఉప్పల్ వేదికగా మొత్తం ఏడు మ్యాచ్‌లు జరగనున్నాయి. డేవిడ్ వార్నర్ సారథ్యంలో ఐపీఎల్ 2016 టైటిల్ గెలిచిన సన్‌రైజర్స్ హైదరాబాద్.. 2018, 2024లో ఫైనల్ చేరినా విజేతగా నిలవలేకపోయింది. ఈ సీజన్‌లోనైనా టైటిల్ గెలవాలనే లక్ష్యంతో బరిలోకి దిగుతోంది. ఐపీఎల్ 2026 ప్రారంభ మ్యాచ్‌లోనే డిఫెండింగ్ ఛాంపియన్ ఆర్‌సీబీతో సన్‌రైజర్స్

# సీజన్ మధ్యలో బరిలోకి దిగుతా

## కెప్టెన్ ప్యాట్ కమిన్స్ వెల్లడి



ఐపీఎల్ 2026 సీజన్ ప్రారంభానికి ముందు సన్‌రైజర్స్ హైదరాబాద్ అభిమానులకు ఆ జట్టు కెప్టెన్ ప్యాట్ కమిన్స్ గుడ్ న్యూస్ చెప్పాడు. వెన్ను గాయంతో బాధపడుతున్న తాను వేగంగా కోలుకుంటున్నానని, సీజన్ మధ్యలో బరిలోకి దిగుతానని తెలిపాడు. ఇంగ్లండ్‌తో యాషెస్ సిరీస్ సందర్భంగా వెన్ను గాయానికి గురైన ప్యాట్ కమిన్స్.. అప్పటి నుంచి ఆటకు దూరంగా ఉన్న సంగతి తెలిసిందే. ఈ గాయం కారణంగానే అతను ఐసీసీ టీ20 ప్రపంచకప్ 2026 కూడా ఆడలేదు. ఐపీఎల్ 2026 సీజన్ ఆరంభ మ్యాచ్‌లకు కూడా ప్యాట్ కమిన్స్ దూరమయ్యాడు. అతని గైర్హాజరీలో సన్‌రైజర్స్ హైదరాబాద్ కెప్టెన్సీ బాధ్యతలను ఇషాన్ కిషన్‌కు అప్పగించారు. గాయంతో ఆరంభ మ్యాచ్‌లకు దూరమైనా.. ప్యాట్ కమిన్స్ బుధవారం సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టుతో కలిసాడు. గాయంతో ఇబ్బంది పడుతున్నా జట్టుతో కలిసి అతను ప్రయాణించనున్నాడు. బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియంలో బుధవారం జరిగిన ప్రాక్టీస్ సెషన్‌లో కమిన్స్ పాల్గొన్నాడు. వార్మప్‌లు, ఫీల్డింగ్, క్యాచ్‌లు ప్రాక్టీస్ చేశాడు. తక్కువ రనప్‌తో ఖాళీ నెట్స్‌లో కొన్ని బంతులు కూడా బౌలింగ్ చేశాడు.తాజాగా టీమ్ సోషల్ మీడియా టీమ్‌తో మాట్లాడిన కమిన్స్.. తాను కోలుకుంటున్నానని.. సీజన్ మధ్యలో జట్టుకు అందుబాటులోకి వస్తానని చెప్పాడు. 'నేను వెన్ను గాయం నుంచి వేగంగా కోలుకుంటున్నా. ప్రస్తుతం నేను బాగానే ఉన్నా. చిన్నగా నెట్స్‌లో బౌలింగ్ కూడా చేయగలుగుతున్నా. ఐపీఎల్ త్వరలోనే ప్రారంభం కానుంది. కానీ నేను ఆరంభ మ్యాచ్‌లు ఆడలేకపోతున్నా.టోర్నీ మధ్యలో జట్టులోకి వచ్చే అవకాశం ఉంది. అంతా అనుకున్నట్లు జరిగితే నేను టోర్నీ రెండో భాగం, ఫైనల్స్‌లో మైదానంలోకి దిగుతాను' అని కమిన్స్ తెలిపాడు. ఐపీఎల్ 2026 సీజన్‌లో భాగంగా తొలి మ్యాచ్ చిన్నస్వామి స్టేడియం వేదికగా శనివారం(మార్చి 28న) రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు(ఆర్‌సీబీ), సన్‌రైజర్స్ హైదరాబాద్ మధ్య తొలి మ్యాచ్ జరగనున్న సంగతి తెలిసిందే.



# చరిత్ర సృష్టించనున్న భువనేశ్వర్ కుమార్

రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుస్టార్ పేసర్ భువనేశ్వర్ కుమార్.. సరికొత్త చరిత్రను లిఖించేందుకు సిద్ధమయ్యాడు. ఐపీఎల్ 2025 సీజన్‌లో భాగంగా తన పాత జట్టు సన్‌రైజర్స్ హైదరాబాద్‌తో జరిగే తొలి మ్యాచ్‌లో భువనేశ్వర్ కుమార్ రెండు వికెట్లు తీస్తే వరల్డ్ రికార్డ్ నమోదు చేయనున్నాడు. ఐపీఎల్ కెరీర్‌లోనే 200 వికెట్లు తీసిన తొలి పేసర్‌గా చరిత్రకెక్కనున్నాడు. ఇప్పటివరకు 190 మ్యాచులు ఆడిన ఈ ఆర్‌సీబీ స్వింగ్ కింగ్ 27.33 సగటుతో 198 వికెట్లు పడగొట్టాడు. ఇందులో రెండు ఐదు వికెట్ల ప్రదర్శనలు, రెండు నాలుగు వికెట్ల ప్రదర్శనలు ఉన్నాయి. ఐపీఎల్‌లో అత్యధిక వికెట్లు తీసిన బౌలర్ల జాబితాలో పంజాబ్ కింగ్స్ స్పిన్నర్ యుజ్వేంద్ర చాహల్ మాత్రమే అతని కంటే ముందున్నాడు. అత్యధిక ఐపీఎల్ వికెట్లు తీసిన పేసర్ల జాబితాలో భువనేశ్వర్ కుమార్ తర్వాత ముంబై ఇండియన్స్ బౌలర్ జస్‌ప్రీత్ బుమ్రా ఉన్నాడు. అతను 145 మ్యాచుల్లో 22.02 సగటుతో 183 వికెట్లు తీశాడు. చెన్నై సూపర్ కింగ్స్ మాజీ ప్లేయర్ డ్వేన్ బ్రావో 161 మ్యాచుల్లో 183 వికెట్లతో బుమ్రా సరసన నిలిచాడు. ఈ సీజన్‌లో బుమ్రా 200 వికెట్ల మైలురాయి అందుకునే అవకాశం ఉంది. ఐపీఎల్ 2025 మెగా వేలంలో భువనేశ్వర్ కుమార్‌ను ఆర్‌సీబీ రూ.10.75 కోట్ల భారీ ధరకు కొనుగోలు చేసిన సంగతి తెలిసిందే. వేలంలో లక్నో సూపర్ జెయింట్స్, ముంబై ఇండియన్స్ జట్లతో పోటీపడి మరి కొనుగోలు చేసింది. ఆ సీజన్‌లో 14 ఇన్నింగ్స్‌ల్లో 17 వికెట్లతో ఆర్‌సీబీ విజయంలో భువీ కీలక పాత్ర పోషించాడు. ఆర్‌సీబీ తరఫున అత్యధిక వికెట్లు తీసిన రెండో బౌలర్‌గా నిలిచాడు.36 ఏళ్ల భువనేశ్వర్ కుమార్‌కు కొత్త బంతితో అద్భుతమైన రికార్డు ఉంది. పవర్‌ప్లే ఓవర్లలో అతను అత్యధికంగా 79 ఐపీఎల్ వికెట్లు తీసిన బౌలర్‌గా నిలిచాడు. ఈ జాబితాలో ముంబై ఇండియన్స్ లెఫ్ట్ ఆర్మ్ పేసర్ ట్రెంట్ బౌల్ట్ మాత్రమే ఈ భారత వెటరన్‌కు దగ్గరగా ఉన్నాడు. పవర్‌ప్లేలో తీసిన మొత్తం 79 వికెట్లలో 29 వికెట్లను ఇన్నింగ్స్ మొదటి ఓవర్‌లోనే పడగొట్టడం అతని ప్రత్యేకత. గత సీజన్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్‌తో జరిగిన గత మ్యాచ్‌లో భువనేశ్వర్ కుమార్ 43 పరుగులిచ్చి ఒకే వికెట్ తీసాడు. ట్రావిస్ హెడ్ మాత్రమే ఔట్ చేశాడు. ఈ మ్యాచ్‌లో ఇషాన్ కిషన్ 94 పరుగులతో అజేయంగా నిలిచాడు.

జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం
శుక్రవారం,మార్చి,27,2026

# శ్రీరామనవమి సందర్భంగా పాదయాత్రగా భద్రాచలం వెళ్తున్న భక్తులకు మంచినీటి పంపిణీ.



**కుక్కునూరు 26 మార్చి 2026, జనసముద్రం ప్రతినిధి మణికంఠ**

ప్రతి సంవత్సరం ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలోని వివిధ గ్రామాల నుండి శ్రీరామ భక్తులు పాదయాత్రగా భద్రాచలం వెళ్తుంటారు. ఈ పాదయాత్రలో పాల్గొన్న భక్తులకు దారి పొడవున దాతలు భోజన సౌకర్యాలు పలహార సౌకర్యాలు మంచినీటి సౌకర్యాలు వసతి సౌకర్యాలు ఏర్పాటు చేస్తూ ఉంటారు. ఈ క్రమంలో కుక్కునూరు మండలం కివ్వాక గ్రామానికి చెందిన పలువురు రామభక్తులు పెండ్యాల నరసింహమూర్తి, మేకల ప్రశాంత్, కొరిమి సుధాకర్, కడియాల అప్పారావు, మూడుంపురపు వెంకన్న బాబు, నాచపల్లి నాగరాజు తదితరులు చల్లని త్రాగునీరు అందించడం జరిగింది. ఈ త్రాగునీటి సౌకర్యం వినియోగించుకున్న రామ భక్తులు అక్కడ కాసేపు సేద తీరి ఈ ఏర్పాటు చేసిన వారికి అభినందనలు తెలియజేశారు.

# ప్రజా దర్బార్ నిర్వహించి ప్రజల నుంచి వినతులు స్వీకరించి పరిష్కార మార్గం

## చైర్మన్ & ఇంచార్జ్ ముక్కా రూపానంద రెడ్డి




**రైల్వే కోడూరు జనసముద్రం న్యూస్ మార్చి 26**

(రైల్వే కోడూరు నియోజకవర్గ న్యూస్ ఇంచార్జ్ పాణ్యం లోకేష్ బాబు)

ఆంధ్రప్రదేశ్ తిరుపతి జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం ప్రజల మధ్యే నాయకత్వం.. ముక్కా రూపానంద రెడ్డి గారి ఆధ్వర్యంలో ప్రజా దర్బార్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మరియు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నేతృత్వంలో ప్రజల సమస్యలను నేరుగా త్వరితగతన పరిష్కరించే దిశగా ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించబడుతోంది.. ముక్కా రూపానంద రెడ్డి రైల్వే కోడూరు నియోజకవర్గం రాఘవరాజాపురం టిడిపి పార్టీ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా దర్బార్ కార్యక్రమం విజయవంతంగా పూర్తైంది. ఈ కార్యక్రమంలో రైల్వే కోడూరు నియోజకవర్గం టీడీపీ పార్టీ ఇంచార్జ్ మరియు కడప అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ ముక్కా రూపానంద రెడ్డి పాల్గొన్నారు

ఈ సందర్భంగా ప్రజలు తమ సమస్యలను నేరుగా ఆయన ముందుంచి వినిపించారు. ప్రతి సమస్యను శ్రద్ధగా విన్న ముక్కా రూపానంద రెడ్డి , వాటి పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు ప్రజల సమస్యల పరిష్కారం తన మొదటి ప్రాధాన్యత అని పేర్కొంటూ, సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకొని త్వరితగతిన పరిష్కారం అందిస్తామని తెలిపారు. ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉంటానని, ఇలాంటి కార్యక్రమాలు నిరంతరం కొనసాగిస్తామని చెప్పారు ఎన్ డి ఏ కూటమి నేతలు, సంబధిత అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

# నేత్రపర్వంగా శివ కళ్యాణం



**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా మార్చి 26 ద్వారకా తిరుమల.**

ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకాతిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఉపాలయమైన క్షేత్ర పాలకునిగా విరాజిల్లుతున్న శ్రీ భ్రమరాంబ మల్లేశ్వర స్వామి వారి ఆలయంలో శివదేవుని కళ్యాణ మహోత్సవం గురువారం నేత్రపర్వంగా జరిగింది.

ఆరుద్ర నక్షత్రాన్ని పురస్కరించుకుని వైభవంగా నిర్వహించిన ఈ వేడుకల్లో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. ముందుగా ఆలయ అర్చకులు ఆలయ ముఖా మండపంలో ఏర్పాటు చేసిన వేదికపై గంగా, పార్వతి సమేత శివయ్య కళ్యాణమూర్తులను ఉంచి అర్చకులు పుష్పలంకారాలు చేశారు. శుభ ముహూర్త సమయంలో నూతన వధూవరుల శిరస్సులపై జీలకర్ర బెల్లం ధరింపజేసి మాంగల్య ధారణ, తలంబ్రాలు, మేళ తాళాలు, మంగళ వాయిద్యాల నడుమ స్వామివారి కల్యాణాన్ని అత్యంత వైభవోపేతంగా జరిపారు.

# చిన్న వెంకన్న సేవలో ఉంగుటూరు ఎమ్మెల్యే.



ఎమ్మెల్యేకి స్వామివారి ప్రతిమను అందిస్తున్న ఈవో.

**జన సముద్రం న్యూస్ ఏలూరు జిల్లా మార్చి 26 ద్వారకాతిరుమల.**

ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారక తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయానికి ఉంగుటూరు ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజు దంపతులు గురువారం ఉదయం ఆలయానికి విచ్చేశారు. వారికి ఆలయ అధికారులు, పండితులు తూర్పు వైపు గాలిగోపురం వద్ద ఆలయ మర్యాదలతో ఘన స్వాగతం పలుకుగా అనంతరం స్వామివారి అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. అనంతరం ఆలయ ముఖ మండపంలో వేద పండితులు వేద ఆశీర్వచనాలు, స్వామివారి ప్రసాదాలను శేష వస్త్రాన్ని సమర్పించారు. ఈవో యర్రం శెట్టి భద్రాజి స్వామివారి జ్ఞాపికను అందించారు.

# అంగన్వాడి కేంద్రాల మెరుగుదలకు చర్యలు తీసుకోవాలి బాలల హక్కుల పరిరక్షణ కమిటీ.



**జిల్లాఇంచార్జి జనసముద్రం న్యూస్.మార్చితేది25**

అల్లూరి జిల్లా పాడేరు కొయ్యూరు మండలంలోని ఐసీడీఎస్ ప్రాజెక్ట్ ఆఫీసర్ దేవమణి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిటీ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మండలంలో ఉన్న అంగన్వాడి కేంద్రాల పరిస్థితులపై విస్తృతంగా చర్చించారు.అంగన్వాడి కేంద్రాల్లో పిల్లలకు అందిస్తున్న ఆహారం నాణ్యత, పరిశుభ్రత, పిల్లల కోసం కల్పిస్తున్న సౌకర్యాలు, ఆట వస్తువులు, మరియు కేంద్రాల వాతావరణం గురించి కమిటీ సభ్యులు వివరాలు తెలుసుకున్నారు. పిల్లలకు ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించడం, సరైన పోషకాహారం అందించడం అత్యంత ముఖ్యమని వారు పేర్కొన్నారు.మండలంలో అనేక అంగన్వాడి కేంద్రాలు ప్రైవేట్ భవనాల్లో నడుస్తున్నాయని గుర్తుచేసి, ప్రతి గ్రామంలో ప్రభుత్వ భవనాలు ఏర్పాటు చేయాలని కమిటీ విజ్ఞప్తి చేసింది. అదేవిధంగా, ప్రతి కేంద్రంలో పిల్లల మానసిక, శారీరక అభివృద్ధికి తోడ్పడేలా ఆట వస్తువులు, విద్యా సామగ్రి సమృద్ధిగా ఉండేలా చర్యలు తీసుకోవాలని కోరారు.రాష్ట్ర ప్రతినిధి జి. దామోదర్ గారి ఆదేశాల మేరకు రాష్ట్ర కో-కన్వీనర్లు కాంగు శుభ శర్మ, శరవ స్వర్ణకుమారి ఆధ్వర్యంలో కొయ్యూరు మండలంలోని ఎంపిక చేసిన అంగన్వాడి కేంద్రాలకు చిన్నారుల కోసం ఆట వస్తువులు పంపిణీ చేయనున్నట్లు కమిటీ సభ్యులు ఐసీడీఎస్ పీఓ దేవమణి గారికి తెలిపారు.పిల్లల హక్కులు, ఆరోగ్యం, విద్య, మరియు సమగ్ర అభివృద్ధి కోసం బాలల హక్కుల పరిరక్షణ కమిటీ ఎల్లప్పుడూ కృషి చేస్తుందని వారు స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ రీమల గంగాధర్, జిల్లా కో-కన్వీనర్లు మది గోవర్ధనగిరి, పాటి చంద్రశేఖర్, దీపూరు రాజబాబు, కొర్ర తిరుపతిరావు, మండల కన్వీనర్ వారం నూకరాజు తదితరులు పాల్గొన్నారు.


# డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం పర్యవేక్షించిన సొసైటీ చైర్మన్.



**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా మార్చి 26 ద్వారక తిరుమల.**

గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు, మండల పార్టీ అధ్యక్షులు లంకా సత్యనారాయణ ఆదేశాల మేరకు ద్వారకాతిరుమల మండలం తిరుమల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో గురువారం డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని తిరుమలం పాలెం సొసైటీ చైర్మన్ మాసిరెడ్డి హరిబాబు పర్యవేక్షించారు. అనంతరం పిల్లలుతో కలిసి భోజనం చేశారు.ప్రభుత్వం మెనూ ప్రకారం రోజు భోజనం అందిస్తున్నారా లేదని పిల్లలను అడిగి తెలుసుకున్నారు. ఆయన మాట్లాడుతూ... కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో పటిష్టంగా అమలవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎంసి చైర్మన్ పట్టణపు సత్యనారాయణ, మండల మైనార్టీ సేల్ కార్యదర్శి సయ్యద్ మీరా, గ్రామ పార్టీ కార్యదర్శి గుంపుల లక్ష్మణరావు, కూటమి నాయకులు తదితరులున్నారు.

# మార్చి 27 నుండి ఏప్రిల్ 05 వరకు అంగరంగ వైభవంగా ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాలు







- ఏప్రిల్ 1న సాయంత్రం 6.30 నుండి రాత్రి 8.30 గంటల వరకు శ్రీ సీతారాముల కల్యాణం
- సీతారాముల కల్యాణానికి హాజరుకానున్న ముఖ్యమంత్రి చంద్రబాబు దంపతులు

**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, మార్చి 26:**

కడప జిల్లా ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామివారి ఆలయంలో మార్చి 27 నుండి ఏప్రిల్ 05వ తేదీ వరకు శ్రీరామనవమి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా జరుగనున్నాయి. కోదండ రామాలయం కళ్యాణ వేదిక పురవీధు లను విద్యుత్ దీపాలతో శోభాయ మానంగా అలంకరించారు.

బ్రహ్మోత్సవాలలో ప్రతి రోజు ఉదయం 7.30 నుండి 9.30 గంటల వరకు, రాత్రి 7 నుండి 9 గంటల వరకు వాహన సేవలు జరుగుతాయి.

బ్రహ్మోత్సవాల్లో వాహనసేవల వివరాలు :

తేదీ

మార్చి 27. 03.2026.

ఉదయం ధ్వజారోహణం (ఉదయం 9.30 నుండి 10.15 గంటల వరకు వృషభ లగ్నం), ఉదయం 11 గం.ల నుండి 12 గం.ల వరకు శ్రీరామనవమి ఆస్థానం, సాయంత్రం 4 గం.ల నుండి పోతన జయంతి, కవి సమ్మేళనం.

రాత్రి శేష వాహనం

28.03.2026.

ఉదయం వేణుగానాలంకారము

రాత్రి హంస వాహనం

29.03.2026.

ఉదయం వటపత్రశాయి అలంకారము

రాత్రి సింహ వాహనం

30.03.2026.

ఉదయం నవనీత కృష్ణాలంకారము

రాత్రి హనుమంత వాహనం

31.03.2026.

ఉదయం మోహినీ అలంకారము

రాత్రి గరుడసేవ

01-04-2026

ఉదయం శివధనుర్భాణ అలంకరణ

మద్యాహ్నం 03.15 గం.లకు కాంత కోరిక, ఎదుర్కోలు ఉత్సవం

సాయంత్రం 06.30 గం.ల నుండి 08.30 గం.ల వరకు శ్రీ సీతారామ కల్యాణోత్సవం

రాత్రి గజవాహనము

02-04-2026

ఉదయం రథోత్సవం

03-04-2026

ఉదయం కాళీయమర్ధనాలంకారము

రాత్రి అశ్వవాహనం

04-04-2026

ఉదయం చక్రస్నానం

రాత్రి ధ్వజావరోహణం.

ఏప్రిల్ 05వ తేదీ సాయంత్రం 6 నుండి రాత్రి 9 గంటల వరకు పుష్పయాగం నిర్వహించనున్నారు.

# సమర్ధవంతమైన పాలన మోదీ కే సాధ్యం

- బిజెపి మండల అధ్యక్షుడు శివకుమార్
- మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ మంగతల్లి
- మహిళా మోర్చా జిల్లా కార్యదర్శి గౌరీ పార్వతి



**జిల్లాఇంచార్జి జనసముద్రం న్యూస్ మార్చి తేది 25**

అల్లూరి జిల్లా కొయ్యూరు ఎంతటి క్లిష్ట పరిస్థితులు ఎదురైనా దేశ ప్రజలు ఇబ్బందులు పడకుండా సమర్థవంతమైన పాలన నందించడం భారత ప్రధాని నరేంద్ర మోదీకే సాధ్యమవుతుందని బిజెపి కొయ్యూరు మండల అధ్యక్షుడు సంపరి శివకుమార్, పాడేరు మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ మచ్చల మంగతల్లి, మహిళా మోర్చా జిల్లా కార్యదర్శి గౌరీ పార్వతి పేర్కొన్నారు. మండలంలోని బాలారం గ్రామంలో పార్టీ మండల అధ్యక్షుడు శివకుమార్ అధ్యక్షతన మండల పదాధికారుల సమావేశాన్ని నిర్వహించారు.

ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ విపత్కర సమయాల్లో సైతం దేశ ఆర్థిక అభివృద్ధికి ఇబ్బందులు కలగకుండా ప్రధాని నరేంద్ర మోదీ సమర్థవంతమైన నిర్ణయాలు తీసుకుంటున్నారని కొనియాడారు. పశ్చిమ ఆసియా ఖండంలో కొనసాగుతున్న యుద్ధం నేపథ్యంలో ప్రపంచం వణుకుతున్నప్పటికీ భారత్ మాత్రం ధైర్యంగా ముందుకు సాగుతోందన్నారు. శాంతి చర్చల ద్వారా యుద్ధాన్ని ఆపడం ప్రపంచ దేశాలకు శ్రేయస్కరమని ఇరుదేశాలఅధినేతలతోమోడీమాట్లాడుతున్నారన్నారు. అనేక దేశాల్లో ఆర్థిక సంక్షోభం వెంటాడుతున్న భారతదేశంలో అటువంటి పరిస్థితులు రాకుండా కఠిన నిర్ణయాలు చర్యలు చేపడుతున్నారని ఇది బిజెపి ప్రభుత్వానికి మాత్రమే సాధ్యమన్నారు. జిల్లాలో పార్టీ బలోపేతానికి సమిష్టిగా కృషి చేయాలని, గ్రామస్థాయి నుండే పార్టీని బలోపేతం చేసే దిశగా ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేయాలని పిలుపునిచ్చారు. ప్రజా శ్రేయస్సుకు రైతు సంక్షేమానికి కేంద్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యత నిస్తోందని పాడేరు మార్కెట్ కమిటీ చైర్పర్సన్ మంగతల్లి పేర్కొన్నారు. ఇటీవల యాదవ సంఘం అల్లూరి జిల్లా అధ్యక్షునిగా నియమితులైన బిజెపి కొయ్యూరు మండలం మాజీ అధ్యక్షుడు మురుకుర్తి అప్పలరాజు దంపతులను, మహిళా మోర్చా జిల్లా కార్యదర్శిగా నియమితులైన గౌరీ పార్వతిని నేతలు సాలువలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల ప్రధాన కార్యదర్శి సన్యాసిరావు, మహిళా నేత భవాని, పదాధికారులు మల్లేష్, చిన్ని రాజు ధార్మిక సంస్థల సేవా ప్రతినిధి డివిడి ప్రసాద్ పాల్గొన్నారు.

# చేతిపంపులు బాగుచేస్తామన్నా అధికారులు మాట మరిచారు.



**జిల్లా ఇంచార్జి జన సముద్రం న్యూస్.మార్చితేది 25**

అల్లూరి సీతారామరాజు జిల్లా, కొయ్యూరు మండలంలోని గ్రామాలు ఈ వేసవిలో తీవ్ర తాగునీటి సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నాయి. గ్రామాల మధ్యలో ఒకప్పుడు జీవనాధారంగా నిలిచిన చేతిపంపులు (బోర్లు) ఇప్పుడు పాడై నిరుపయోగంగా మారి నిశ్శబ్ద సాక్షుల్లా నిలిచిపోయాయి.

ఫిబ్రవరి నెలలో మండల అధికారులు "పాడైన చేతిపంపులను త్వరలోనే మరమ్మతు చేసి మళ్లీ వినియోగంలోకి తీసుకువస్తాం" అని హామీ ఇచ్చారు. అయితే ఆ హామీ ఇచ్చి నెలకుపైగా గడిచిపోయినా, గ్రామాల్లో పరిస్థితి మాత్రం మారలేదు. అధికారులు మాటల్లోనే పరిమితమైపోయారని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటికే మండలంలో వేసవి తీవ్రత పెరిగింది. ఇంటింటికీ కుళాయిల ద్వారా సరఫరా అవుతున్న నీరు సరిపడా అందడం లేదు. గంటల కొద్దీ ఎదురుచూసినా నీరు రావడం లేదు."చేతిపంపులు బాగుచేస్తే కనీసం తాగునీటి సమస్య కొంత వరకు తీరుతుంది" అని గ్రామస్తులు వేడుకుంటున్నారు.

కానీ అధికారులు స్పందించకపోవడంతో ప్రజల నిరాశ మరింత పెరుగుతోంది.వేసవి ఎండలు మండుతున్న ఈ సమయంలో, పాడైపోయిన చేతిపంపులు కేవలం ఇనుప ముక్కలుగా కాకుండా ప్రజల ఆశలు, అవసరాలు కూడా అక్కడే నిలిచిపోయినట్లుగా కనిపిస్తున్నాయి. ఇప్పటికైనా అధికారులు మేలుకొని తక్షణ చర్యలు తీసుకుని, ప్రజల దాహాన్ని తీర్చాలని గ్రామస్తులు ఆశగా ఎదురుచూస్తున్నారు.

# సమాజ హితమే ప్రభుత్వ ధ్యేయం..! పశువైద్య శిబిరంలో ఎమ్మెల్యే జూలకంటి

**పల్నాడు జిల్లా ప్రతినిధి ,జన సముద్రం న్యూస్ ,మార్చి 26**





సమాజ హితమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యేజూలకంటిబ్రహ్మానందరెడ్డిపునరుద్ఘాటించారు . గురువారం మండల పరిధిలోని తేరాల గ్రామంలో దుర్గి వ్యవసాయ మార్కెట్ సౌజన్యంతో పల్నాడు జిల్లా పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత పశు వైద్య శిబిరాన్ని ఎమ్మెల్యే జూలకంటి ప్రారంభించారు. ముందుగా గో పూజలు నిర్వహించి, గోవులకు, కోడెద్దులకు, జీవాలకు రోగ నిరోధక వాక్సిన్ మందులను అందజేశారు.

అనంతరం వైద్య శిబిరంలో ఏర్పాటు చేసి పశు ఆరోగ్య స్టాల్స్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ.. రైతు సంక్షేమానికి ఆనాడు టీడీపీ ప్రభుత్వం అమలు చేసిన 100 రకాల పథకాలను వైసీపీ ప్రభుత్వ హయంలో రద్దు చేసి, వ్యవసాయ రంగాన్ని అపహస్యం చేశారని మండిపడ్డారు.

కూటమి ప్రభుత్వం వచ్చిన వెంటనే దాదాపు 90 సంక్షేమ పథకాలను వెంటనే పునరుద్దరించామని గుర్తు చేశారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు రైతు పక్షపాతి అని కొనియాడారు. పంట గిట్టుబాటు ధరలు కల్పించడంలోనూ, కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడంలోనూ ప్రభుత్వం కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేస్తోందన్నారు. ఇచ్చిన హామీకి కట్టుబడి అన్నదాత సుఖీభవ పథకం ద్వారా రైతులకు పంట పెట్టుబడిసాయంఅందించిచఆదుకుంటున్నామన్నారు .గ్రామాల్లో మౌళిక వసతల రూపకల్పనకు చంద్రబాబు ప్రత్యేక ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారని వివరించారు. రాష్ట్రాభివృద్ధి శరవేగంగా జరగాలంటే కూటమిని మరోసారి అధికారంలోకి తీసుకురావడం వలనే సాధ్యపడుతోందని జోష్యం చెప్పారు.

ఈ కార్యక్రమంలో పశు సంవర్ధక శాఖ ఏడీ మోహన్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ లింగా బ్రహ్మయ్య, వైస్ చైర్మన్ మునుగోటి సత్యం, టీడీపీ మండల పార్టీ అధ్యక్షులు జానికీ రామయ్య, ఎఎంసీ కర్యదర్శి సత్యనారాయణ రెడ్డి పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలపై నిర్లక్ష్యం వహిస్తే సహించను..!

## ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి







**పల్నాడు జిల్లా ప్రతినిధి ,జనసముద్రం న్యూస్ ,మార్చి 26**

ప్రజా సమస్మలపై అధికారులు నిర్లక్ష్యం వహిస్తే సహించేదిలేదు అని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి పునరుద్ఘాటించారు. గురువారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన ప్రజాదర్బార్ లో పాల్గొని, ప్రజల నుంచి సమస్యల అర్జీలను స్వీకరించారు. పలు సమస్యలపై అందించిన అర్జీలను పరిశీలించి, సంబంధిత శాఖల అధికారులకు ఫోన్ చేసి, తక్షణమే పరిష్కరించాలని ఆదేశించారు.

**ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ..**
ప్రాధమిక దశలోనే ప్రజా సమస్యలపై అధికారులు దృష్టి సారించాలని కోరారు. ప్రజలకు పారదర్శక సేవలు అందించినప్పుడు ప్రభుత్వం పట్ల విశ్వసనీయత పెరుగుతోందని చెప్పారు.

ఈ కార్యక్రమంలో కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# టీడీపీ కార్యకర్తల సంక్షేమమే పరమావధి..!

## ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి

**పల్నాడు జిల్లా ప్రతినిధి ,జనసముద్రం న్యూస్ ,మార్చి 26**




తెలుగుదేశం పార్టీ కార్యకర్తల సంక్షేమమే పరమావధి అని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి అన్నారు. ఇటీవల రెంటచింతల మండలం, పాలువాయి గ్రామానికి చెందిన టీడీపీ కార్యకర్త దేరంగుల అప్పారావు ప్రమాదవశాత్తు మరణించగా, వారి కుటుంబ సభ్యులకు స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం గురువారం పార్టీ సభ్యత్వ ప్రమాద బీమా ద్వారా రూ. 5 లక్షల నగదు చెక్కును ఎమ్మెల్యే జూలకంటి అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. కష్టకాలం కార్యకర్తలకు అండగా నిలవడంలో టీడీపీ ముందుంటుందన్నారు. రూ. 100 ల పార్టీ సభ్యత్వం కార్యకర్త కుటుంబానికి ఆర్థిక అండగా నిలుస్తోందని చెప్పారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మందలపు హనిమిరెడ్డి, గ్రామపార్టీ అధ్యక్షులు తేలుకుట్ల కోటిరెడ్డి, పార్టీ నాయకులు కొంగర సాంబయ్య, చిన్నోడు, నాగరాజు తదితరులు ఉన్నారు.

# మెగా వైద్య శిబిరాన్ని ప్రారంభించిన శాసన సభ్యులు కన్నా



**(జనసముద్రం )(నాయక్ )**

రాజుపాలెం మండలం గణపవరం గ్రామం నందు కన్నా రంగయ్య చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో . బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ మరియు రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ వారిచే నిర్వహించబడిన మెగా వైద్య శిబిరాన్ని ప్రారంభించిన. సత్తెనపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు కన్నా లక్ష్మీనారాయణ ఈ కార్యక్రమంలో భారీ ఎత్తున ప్రజలు వైద్య శిబిరంలో పాల్గొన్నారు. అనంతరం కన్నా మాట్లాడుతూ.. ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి మెడిసిన్.అందజేస్తారని అందరూ.ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఉచితంగా వైద్య శిబిరాన్ని నిర్వహించినందుకు 9బసవతారకం హాస్పిటల్ వారికి మరియు డాక్టర్లకు కృతజ్ఞతలు తెలియజేశారు .

ఈ కార్యక్రమంలో వివిద హోదాలో ఉన్న జిల్లా రాష్ట్ర నాయకులు జిల్లా నాయకులు మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# రైతుల రెవెన్యూ సమస్యలు త్వరగా పరిష్కరించండి

## యనమల మదన్మోహన్

**లక్కిరెడ్డిపల్లి. సముద్రం న్యూస్ మార్చి 26**

లక్కిరెడ్డిపల్లి మండలంలో రైతుల రెవెన్యూ సమస్యలు త్వరగా పరిష్కరించి అర్హులైన లబ్ధిదారులకు న్యాయం చేకూర్చాలని లక్కిరెడ్డిపల్లి మండల తహసిల్దార్ క్రాంతి కుమార్ ని తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు యనుముల మదన్ మోహన్ కోరారు. గురువారం నాడు స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో మండలంలో ఉన్న వివిధ సమస్యలపై తహసిల్దార్ తో చర్చించి రెవెన్యూ సమస్యలపై కార్యాలయాలకు వచ్చే ప్రజలకు వీలైనంత త్వరగా సమస్యను పరిష్కరించి న్యాయం చేకూర్చాలని తెలిపారు.కూటమిప్రభుత్వంలోరాష్ట్ర రవాణా,యువజన& క్రీడా శాఖ మంత్రివర్యులు శ్రీ మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మరియు వారి సోదరుడు డాక్టర్ మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి ప్రజా సమస్యలు పరిష్కరించేందుకు అనునిత్యం కృషి చేస్తున్నారని, మండలంలో శాశ్వత భూ సమస్య పరిష్కారం చేసేటందుకు అధికారులకు అనునిత్యం దిశా నిర్దేశం చేస్తున్నారని కూటమి ప్రభుత్వం ప్రజల ప్రభుత్వమని ప్రజా సమస్యల పరిష్కరించి




ప్రజలకు పెద్దపీట వేయడమే తమ దేయమని యనమల మదన్ మోహన్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సింగల్ విండో అధ్యక్షుడు దేవేందర్ రెడ్డి, కాంట్రాక్టర్ పాపయ్య, అగ్రహారం డీలర్ మండ్ల రామాంజనేయులు డీలర్ అన్వర్, సయ్యద్ మసూద్, సహదేవ, కొలిమి పకీరయ్య,లక్కిరెడ్డిపల్లిఓబులేసు,రజాక్,రామాంజనేయులు, ఆదిమూలం గంగయ్య చింతకుంటపల్లి బాబు, రిజ్వాన్ టిడిపి నాయకులు కార్యకర్తలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# వర్షాల వల్ల అరటి తోటల నష్టాన్ని పరిశీలించి

## రైతులకు భరోసా ఇచ్చిన ముక్కా రూపానంద రెడ్డి



**రైల్వే కోడూరు జనసముద్రం న్యూస్ మార్చి 26**
**(రైల్వే కోడూరు నియోజకవర్గం న్యూస్ ఇంచార్జ్ పాణ్యం లోకేష్ బాబు)**

ఆంధ్రప్రదేశ్ తిరుపతి జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం ఓబులువారిపల్లి మండలం, వై.కోట పంచాయతీలో ఇటీవల కురిసిన వర్షాల కారణంగా నష్టపోయిన అరటి తోటలను రైల్వే కోడూరు నియోజకవర్గం టీ.డీ.పీ, పార్టీ ఇంచార్జ్ మరియు కడప అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ చైర్మన్ ముక్కా రూపానంద రెడ్డి పరిశీలించారు.

ఈ సందర్భంగా రైతులతో మాట్లాడి పంట నష్టంపై వివరాలు తెలుసుకున్నారు. వర్షాల వల్ల ఎదురైన ఇబ్బందులను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, రైతులకు తగిన సహాయం అందేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

రైతులు ధైర్యంగా ఉండాలని, ప్రభుత్వం వారి పక్షాన నిలుస్తుందని తెలిపారు. అవసరమైన సహాయం త్వరగా అందేలా అధికారులతో సమన్వయం చేసుకుంటామని చెప్పారు.

ఈ కార్యక్రమంలో ఎన్ డి ఏ, కూటమి నేతలు పాల్గొన్నారు.

# ఉత్తరాంధ్ర ఉన్నతికి గేమ్ ఛేంజర్ గా స్టీల్ ప్లాంట్..!

**- రాష్ట్ర జీడీపీ వృద్ధికి కీలక అడుగులు ..!**
**- ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మనందరెడ్డి**

**పల్నాడు జిల్లా ప్రతినిధి ,జనసముద్రం న్యూస్ ,మార్చి 26**

అనకాపల్లి జిల్లాలో అర్సెలార్ మిట్టల్ అండ్ నిప్పాన్ స్టీల్ సంయుక్తంగా ఏర్పాటు చేస్తున్న స్టీల్ ప్లాంట్ ఉత్తరాంధ్ర ఉన్నతికి ఇది ఒక గేమ్ ఛేంజర్ గా మారుబోతోందని ఎమ్మెల్యే జూలకంటి ఆశాభావం వ్యక్తం చేశారు.

గురువారం వెల్దుర్తి క్యాంపు కార్యాలయం ఏర్పాటు చేసినమీడియాసమావేశంలోఆయన మాట్లాడుతూ... గతంలో ఎన్నడూ లేని విధంగా ఇంత పెద్ద భారీ స్టీల్ ప్లాంట్ కు శంకుస్థాపన జరగడం గర్వకారణంగా ఉందన్నారు. ఈ స్టీల్ ప్లాంట్ నిర్మాణంతో ఉత్తరాంధ్ర అభివృద్ధిలో కొత్త యుగానికి నాంది పలుకుతుందని చెప్పారు. స్టీల్ ప్లాంట్‌కు కేంద్రమంత్రి కుమారస్వామి, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ శంకుస్థాపన చేయడం శుభపరిణామమని చెప్పారు. దేశంలోనే అతిపెద్ద ప్రాజెక్టుల్లో ఒకటైన ఈ ప్లాంట్ దాదాపు రూ. 1 లక్ష, 35 వేల 964 కోట్ల పెట్టుబడితో నిర్మితమవ్వడం గొప్ప విషయమన్నారు. దీని ద్వారా పత్యక్షంగా, పరోక్షంగా లక్షకు పైగా ఉద్యోగ అవకాశాలు ఏర్పడతాయని ధీమా వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్, పారదర్శక విధానాలు, వేగవంతమైన అనుమతులు పెట్టుబడులను ఆకర్షిస్తున్నాయన్నారు. మంత్రి నారా లోకేష్ చొరవతో పెట్టుబడిదారులతో నిరంతర చర్చలు, సమన్వయం, తక్కువ సమయంలో అనుమతులు ఇవ్వడం వలన ఈ ప్రాజెక్టు సాధ్యమైందన్నారు. 'జాబ్ ఫస్ట్' విజన్‌తో యువతకు ఉపాధి కల్పన లక్ష్యంగాఈప్రాజెక్టునుముందుకుతీసుకువచ్చామన్నారు.

**రాష్ట్ర జీడీపీ వృద్ధికి కీలక ఘట్టం..!**
విశాఖపట్నం ఆర్థిక రాజధానిగా ఎదగడానికి, రాష్ట్ర జీడీపీ వృద్ధికి, పెట్టుబడుల ప్రవాహం పెరగడానికి



కీలక ఘట్టానికి అడుగులు పడ్డాయని ఎమ్మెల్యే జూలకంటి చెప్పారు. సుమారు 5,465 ఎకరాల్లో నిర్మాణం జరుగుతున్న ఈ పరిశ్రమ రెండు దశల్లో పూర్తవుతోందని తెలిపారు. మొదటి దశలో సంవత్సరానికి 7.3 మిలియన్ టన్నులు, రెండవ దశలో 10.5 మిలియన్ టన్నుల ఉత్పత్తి జరుగుతుందని వివరించారు. కబ్జాలు, దౌర్జన్యాలు, కూల్చివేతలు, కేసులు, అభద్రతా భయంతో మానసిక వేదనకు గురైన ఉత్తరాంధ్ర ప్రజలకు ఈ ప్రాజెక్టు అభివృద్ధిపై ఆశలు నింపి, భవిష్యత్తుపై నమ్మకాన్ని కల్పిస్తుందని చెప్పుకొచ్చారు.


# ఈనెల 28న జరిగే ఐజేయూ ప్లీనరీని జయప్రదం చేయండి..

**- 28న ప్లీనరీకి సియం చంద్రబాబు రాక..**
**- ఐజేయూ మెంబెర్ మాగులూరి రాంబాబు**

**పల్నాడు జిల్లా ప్రతినిధి ,జన సముద్రం న్యూస్ ,మార్చి 26**

మాచర్లః ఏపియూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షులు ఐవి సుబ్బారావు సారధ్యంలో ఈనెల 27,28,29 వతేదీలలో విజయవాడలో జరిగే ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ (ఐజేయూ) ప్లీనరీకి రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు 28 వ తేదీశనివారం రానున్నారని,ఆరోజు ఈకార్యక్రమానికి జర్నలిస్టు మిత్రులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ (ఐజేయూ) నేషనల్ కౌన్సిల్ మెంబర్ మాగులూరి రాంబాబు కోరారు.ఈ కార్యక్రమంలో ఐజేయూ జాతీయ అధ్యక్షులు శ్రీనివాసరెడ్డి,జాతీయ కార్యదర్శి సోమసుందర్, ప్రెస్ అకాడమీ చైర్మన్ ఆలపాటి సురేష్,ఏపియూడబ్ల్యూజే ఆంధ్రప్రదేశ్ అధ్యక్షులు ఐవి సుబ్బారావుతో పాటు పలువురు





జాతీయ,రాష్ట్ర స్థాయి నాయకలు పాల్గొని జర్ణలిస్టుల సమస్యలు,ప్రస్తుత పరిస్థితుల్లో సమాజానికి ఏవిధమైన వార్తలు అందించాలి,
యూనియన్లు ఎలా పని చేయాలి,ప్రాంతీయ,జాతీయ రాజకీయాలు జర్నలిజంపై ఏవిధమైన ప్రభావం చూపుతున్నాయి,జర్నలిస్టులు-యాజమాన్యాల మధ్య కొనసాగుతున్న సంబందాలు ఏవిధంగా ఉండాలి, అక్రెడిటేషన్,ఇళ్ల స్థలాలు,జర్నలిస్టుల క్షేమం, సంక్షేమం, ప్రపంచంలో కృత్రిమమేధ (ఏఐ)ప్రభావం, జర్నలిస్టుల రక్షణకు తీసుకోవలసిన జాగ్రత్తలు వంటి అనేక విషయాలపై ప్రసంగిస్తారని తెలిపారు.ముప్పై సంవత్సరాల తర్వాత ఐజేయూ 11వ ప్లీనరీ విజయవాడలో జరుగుతుందన్నారు.
అదేవిధంగా సియం చంద్రబాబు నాయుడు కూడ జర్నలిస్టులసమస్యలగురించితీసుకోబోయేనిర్ణయాల పై ప్రసంగించే అవకాశముందన్నారు.
వీలైతే నజరానాలు కూడ ప్రకటించే అవకాశం లేకపోలేదన్నారు.
ఈ సమావేశంలో మాట్లాడే నాయకుల విలువైన ప్రసంగాలు జర్నలిస్టులకు ఎంతో ఉపయోగకరమని అన్నారు.మూడురోజులు జరిగే ఈ ప్లీనరీ ఏర్పాట్లన్ని యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు ఐవి సుబ్బారావు యూనియన్ నాయకుల సహకారంతో నిద్రాహారాలు కూడమానిరేయింబళ్ళదగ్గరుండిచూసుకుంటున్నారని తెలిపారు.కనుక ఈకార్యక్రమానికి జర్నలిస్టులు మద్ధతు తెలిపి పెద్దసంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఐజేయూ మెంబెర్ మాగులూరి రాంబాబు కోరారు.

# దళిత క్రైస్తవులను ఎస్సీ జాబితాలో చేర్చాలి. సుప్రీంకోర్టు తీర్పును పునఃపరిశీలించాలి.

**- మతం మారినా అంటరానితనం, వివక్ష పోవడం లేదు; దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా కల్పించాల్సిందే.**
**- ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ఏలూరు జిల్లా కార్యదర్శి పిల్లి రామకృష్ణ డిమాండ్.**


**కుక్కునూరు 26 మార్చి 2026,**
**జనసముద్రం ప్రతినిధి మణికంఠ**




దళిత క్రైస్తవులను ఎస్సీలుగా పరిగణించరాదని సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును పునఃపరిశీలించాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ఏలూరు జిల్లా కార్యదర్శి పిల్లి రామకృష్ణ డిమాండ్ చేశారు. రెండు రోజులు నుండి కుక్కునూరు మండల కేంద్రంలో జరుగుతున్న వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా వర్క్ షాప్ ముగింపు సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సుప్రీంకోర్టు వెలువరించిన తీర్పు దురదృష్టకరమని ఆవేదన వ్యక్తం చేశారు. క్రైస్తవ మతంలో కులాలు ఉండవనే సాకుతో దళిత క్రైస్తవులను ఎస్సీ జాబితా నుండి మినహాయించడం సరైంది కాదని రామకృష్ణ పేర్కొన్నారు. ఏ మతంలో ఉన్నప్పటికీ దళితులు అంటరానితనానికి, సామాజిక వివక్షకు గురవుతూనే ఉన్నారని ఆయన స్పష్టం చేశారు. క్రైస్తవ మతంలోకి మారిన వారిని సైతం అగ్రకులాల వారు దళితులుగానే చూస్తూ చిన్నచూపు చూస్తున్నారని, వివిధ రూపాల్లో వారిపై దాడులు మరియు కుల వివక్ష కొనసాగుతూనే ఉన్నాయని వివరించారు. ఎస్సీ జాబితాలో ఉన్న వారందరూ చారిత్రక వివక్షకు గురైన వారేనని, కేవలం మతం మారినంత మాత్రాన సామాజిక స్థితిగతులు మారిపోవని ఆయన గుర్తు చేశారు. కావున, రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి ఈ అంశంపై సుప్రీంకోర్టులో అప్పీల్ చేయాలని, దళిత క్రైస్తవులను కూడా ఎస్సీలుగా పరిగణిస్తూ తగు ఉత్తర్వులు జారీ చేయాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ విజ్ఞప్తికి తాము పూర్తి మద్దతు తెలుపుతున్నామన్నారు.
దళితులందరికీ సమాన హక్కులు, రక్షణ కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏ.రవి, జిల్లా ఉపాధ్యక్షులు యర్రంశెట్టి నాగేంద్రరావు, సిఐటియు జిల్లా కార్యదర్శి యర్నం సాయికిరణ్, వ్యకాస జిల్లా నాయకులు,మహంకాళి,జీవరత్నం,వెంకట్రావు,ఉడత వెంకటేష్, మండల నాయకులు షేక్ ఖాసీం, మేడిపల్లిబాబు,ఎస్.కె.వలి,పట్లలక్ష్మయ్య,పూలదాసు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# రజత కాంతుల్లో మెరిసిపోతున్న ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామి బ్రహ్మోత్సవ శోభ





**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, మార్చి 26:**


ఒంటిమిట్టలోనిపవిత్రక్షేత్రమైనశ్రీకోదండరామస్వామి ఆలయంలో జరగనున్న వార్షిక బ్రహ్మోత్సవాల సందర్భంగాభక్తుల హృదయాలను పరవశింపజేసేలా టిటిడి అత్యంత వైభవంగా విద్యుత్ అలంకరణలను చేపట్టింది. వెన్నెలను తలపించే వెలుగుల మధ్య ఆలయపరిసరాలుఆధ్యాత్మికఆనందాన్నిప్రసరింపజేస్తూ భక్తులకు దివ్యానుభూతిని అందిస్తున్నాయి.
ఒంటిమిట్ట ఆలయం లోపల మరియు వెలుపల ప్రాంతాలు, పరిసర ప్రాంతాలు, టిటిడి భవనం, వాహన మండపం, ఆలయం ముందు గార్డెన్, ప్రధాన కూడళ్లు, అలాగే ఒంటిమిట్ట నుండి మాధవవరం వరకు మార్గమంతా విద్యుత్ దీపాలతో సుందరంగా అలంకరించారు. నాలుగు మాడ వీధులు, పుష్కరిణి, పార్కింగ్ ప్రాంతం, ఒంటిమిట్ట పరిసర ప్రాంతాలు, కల్యాణ వేదిక తదితర ప్రాంతాలు రాత్రివేళల్లో రజత కాంతులతో మెరిసిపోతూ బ్రహ్మోత్సవాలకు అపూర్వమైన శోభను చేకూర్చుతున్నాయి.
బ్రహ్మోత్సవాల సందర్భంగా 30కి పైగా దేవతామూర్తుల పెద్ద బొమ్మలు, 70కు పైగా ప్రత్యేక డిజైన్ బోర్డులు, అలాగే అనేక అద్భుత ఇల్యూమినేషన్ బోర్డులను ఏర్పాటు చేశారు. దేవాతామూర్తుల పెద్ద బొమ్మలలో శ్రీరామ పట్టాభిషేకం, శ్రీరామ కల్యాణం, అయోధ్య రాముడు, రామబాణం, ఏనుగు మీద శ్రీవారు, గరుత్మంతుడిపై శ్రీవారు, శ్రీ పద్మనాభ స్వామి, అమ్మవారి త్రీడీ రూపం, శ్రీరాముడు శబరి, దశావతారాలు, అష్టలక్ష్ములు వంటి దివ్యరూపాలు విద్యుత్ కాంతుల్లో ప్రకాశిస్తూ భక్తులకు ఆధ్యాత్మిక సౌందర్యాన్ని పంచనున్నాయి.
అదేవిధంగా 20 వేల సీరియల్ లైట్స్, 10 వేల ఫ్లడ్ లైట్లు, 500 రంగు రంగుల లైట్లు, 40 జనరేటర్లు, వివిధ రకాల తోరణాలతో ఒంటిమిట్ట అంతా ప్రకాశవంతంగా మారి బ్రహ్మోత్సవాల వైభవాన్ని మరింత పెంచనున్నాయి.
ప్రత్యేక ఆకర్షణగా కల్యాణ వేదిక ఏప్రిల్ 1న నిర్వహించనున్న శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవాన్ని వీక్షించేందుకు వేలాది మంది భక్తులు తరలి రానున్నారు. వారి సౌకర్యార్థం కల్యాణ వేదిక పరిసరాలు, వాహనాల పార్కింగ్ ప్రాంతం మరియు ఆలయ పరిసరాల్లో 24 ఎల్.ఈ.డి వీడియో డిస్ప్లే బోర్డులను ఏర్పాటు చేస్తున్నారు. వీటి ద్వారా భక్తులు ఎక్కడి నుంచైనా శ్రీ సీతారాముల దివ్య కల్యాణాన్ని కనులారా వీక్షిస్తూ భక్తి పరవశంలో తేలియాడేలా ఏర్పాట్లు చేస్తున్నారు.

# శ్రీరాముడి వడపప్పు, పానకం ఉపయోగాలు డాక్టర్ ఆర్ శ్రీనివాస్ ప్రభుత్వ ఆయుష్ వైద్యాధికారి

(జనసముద్రం )(నాయక్ )(రాజుపాలెం )

శ్రీరామనవమి అనేది శ్రీరాముడు జన్మించిన రోజు. ఈ పండుగను చైత్ర శుద్ధ నవమి రోజున జరుపుకుంటారు. శ్రీరాముడు విష్ణుమూర్తి అవతారం. ధర్మం, న్యాయం, సత్యం, ప్రేమలకు ఆయన ప్రతిరూపం. అందుకే శ్రీరాముడిని ఆదర్శ పురుషుడిగా కొలుస్తారు. శ్రీరామనవమి రోజున ప్రజలు ఉపవాసం ఉండి, రామాలయాలకు వెళ్లి ప్రత్యేక పూజలు చేస్తారు. శ్రీరామ కథను చదువుతారు, వింటారు. రాముల వారి కళ్యాణం జరుపుతారు.ఎందుకీ ప్రసాదం శ్రీరాముడికి ఇష్టం? శ్రీరాముడు సూర్యవంశానికి చెందినవాడు. సూర్యుడు వేడికి, తేజస్సుకు ప్రతీక.శ్రీరామనవమి పండుగ సాధారణంగా వేసవి కాలంలో వస్తుంది. ఈ సమయంలో వాతావరణం వేడిగా ఉంటుంది. వడపప్పు, పానకం శరీరానికి చల్లదనాన్నిస్తాయి. వేడిని తగ్గించి, చల్లదనాన్ని ఇచ్చే పదార్థాలు రామయ్యకు ఇష్టమైనవిగా భావిస్తారు. అందుకే ఈ రెండు పదార్థాలను శ్రీరాముడికి నైవేద్యంగా పెడతారు. వీటి వెనుక ఉన్న ఇతర ప్రాముఖ్యతలు కూడా ఉన్నాయివడపప్పు, పానకం ప్రాముఖ్యత శ్రీరామనవమి పండుగ సాధారణంగా వేసవి కాలంలో వస్తుంది. ఈ సమయంలో వాతావరణం వేడిగా ఉంటుంది. వడపప్పు, పానకం శరీరానికి చల్లదనాన్నిస్తాయి. వడపప్పు అంటే నానబెట్టిన పెసరపప్పు. దీనిని చాలా సులభంగా తయారు చేయవచ్చు. పెసరపప్పును నీటిలో నానబెట్టి, అందులో కొద్దిగా బెల్లం, కొబ్బరి ముక్కలు వేసి కలుపుతారు. అంతే వడపప్పు సిద్ధం.శీతలీకరణ గుణాలు:

పెసరపప్పు శరీరానికి చలువ చేస్తుంది. వేసవి తాపం నుండి ఉపశమనం కలిగిస్తుంది. శ్రీరాముడు శాంత స్వభావుడు. ఆయనకు శాంతికరమైన, చల్లని పదార్థాలను నైవేద్యంగా పెట్టడం సముచితం. వడపప్పు ప్రకృతి సిద్ధమైన పదార్థాలతో తయారవుతుంది. ఇందులో కృత్రిమ రంగులు, పదార్థాలు ఉండవు. ఇది ప్రకృతికి దగ్గరగా ఉండే ఆహారం. శ్రీరాముడు ప్రకృతిని ప్రేమించేవాడు.



ప్రకృతి ప్రసాదాలను ఆయనకు సమర్పించడం ఒక విధమైన కృతజ్ఞత భావం. వడపప్పు తయారు చేయడానికి కావలసిన పదార్థాలు చాలా సులువుగా లభిస్తాయి. పెసరపప్పు, బెల్లం, కొబ్బరి.. ఇవి సామాన్య ప్రజలకు కూడా అందుబాటులో ఉంటాయి. భక్తులు తమ శక్తి మేరకు భక్తితో సమర్పించే నైవేద్యం ఇది.

**ఆరోగ్య ప్రయోజనాలు: డాక్టర్ ఆర్ శ్రీనివాస్**

పెసరపప్పులో ప్రోటీన్లు, విటమిన్లు, ఖనిజాలు పుష్కలంగా ఉంటాయి. ఇది ఆరోగ్యానికి చాలా మంచిది. వడపప్పును నైవేద్యంగా స్వీకరించడం ద్వారా ఆరోగ్యాన్ని కూడా కాపాడుకోవచ్చు. వడపప్పును శుద్ధమైన నీటితో, పరిశుభ్రమైన వాతావరణంలో తయారు చేస్తారు.

ఇది పవిత్రతకు చిహ్నం.శ్రీరాముడు పవిత్రుడు, ఆయనకు పవిత్రమైన నైవేద్యం సమర్పించడం శ్రేయస్కరం.పానకం..

పానకం అంటే బెల్లం నీటితో తయారు చేసిన పానీయం. ఇందులో ఏలకులు, మిరియాలు, శొంఠి వంటి సుగంధ ద్రవ్యాలు కలుపుతారు. ఇది రుచిగా, ఆరోగ్యకరంగా ఉంటుంది. వేసవి కాలంలో శరీరం నీరసంగా ఉంటుంది. పానకం తక్షణ శక్తినిస్తుంది. బెల్లంలో ఐరన్, ఇతర ఖనిజాలు ఉంటాయి. ఇవి శరీరానికి బలాన్నిస్తాయి. శ్రీరాముడు శక్తి స్వరూపుడు, ఆయనకు శక్తినిచ్చే పానీయాన్ని నైవేద్యంగా పెట్టడం సముచితం.

**జీర్ణక్రియకు సహాయం:**

పానకంలో వాడే ఏలకులు, మిరియాలు, శొంఠి జీర్ణక్రియకు సహాయపడతాయి. వేసవిలో జీర్ణ సమస్యలు ఎక్కువగా ఉంటాయి. పానకం తాగడం వల్ల జీర్ణవ్యవస్థ మెరుగుపడుతుంది. శ్రీరాముడు ఆరోగ్య ప్రదాత, ఆయనకు ఆరోగ్యాన్నిచ్చే పానీయాన్ని నైవేద్యంగా పెట్టడం ఒక విధమైన ప్రార్థన. అంతే కాకుండా పానకం రుచిగా, సువాసనగా ఉంటుంది. ఇది తాగడానికి ఆహ్లాదకరంగా ఉంటుంది. శ్రీరాముడు రసజ్ఞుడు, ఆయనకు రుచికరమైన, సువాసనగల పానీయాన్ని నైవేద్యంగా పెట్టడం భక్తి భావాన్ని తెలుపుతుంది. డాక్టర్ ఆర్ శ్రీనివాస్ ఈ క్రింది ఔషధ గుణాలు: ఉంటాయని తెలియపరుస్తున్నారు

పానకంలో వాడే సుగంధ ద్రవ్యాలకు ఔషధ గుణాలు ఉన్నాయి. ఏలకులు నోటి దుర్వాసనను పోగొడుతుంది. మిరియాలు జలుబు, దగ్గు నుండి ఉపశమనం కలిగిస్తాయి. శొంఠి అజీర్ణాన్ని తగ్గిస్తుంది. పానకం ఒక రకంగా ఔషధ పానీయం కూడా. పానకం చల్లగా ఉంటుంది. ఇది అతిథులకు స్వాగతం పలికే పానీయం. శ్రీరామనవమి రోజున భక్తులు రాముడిని తమ ఇంటికి అతిథిగా భావిస్తారు. అందుకే ఆయనకు పానకాన్ని నైవేద్యంగా పెడతారు. ఇది ఆతిథ్య భావానికి చిహ్నం.

వడపప్పు, పానకం కేవలం నైవేద్యాలు మాత్రమే కాదు. అవి సంప్రదాయం, సంస్కృతి, ఆరోగ్యానికి ప్రతీకలు. శ్రీరామనవమి నాడు వీటిని నైవేద్యంగా పెట్టడం వెనుక అనేక అర్థాలు ఉన్నాయి. ఇవి వేసవి తాపం నుండి ఉపశమనం కలిగిస్తాయి. శరీరానికి చల్లదనాన్నిస్తాయి. ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తాయి. ప్రకృతి ప్రసాదాలను సమర్పించినట్లు ఉంటుంది. భక్తి భావాన్ని, ఆతిథ్య భావాన్ని తెలుపుతాయి. అందుకే శ్రీరామనవమి రోజున వడపప్పు, పానకం నైవేద్యాలకు ఇంత ప్రాముఖ్యత ఉంది. ఇవి శ్రీరాముడికి ప్రీతికరమైన నైవేద్యాలు. ఈ నైవేద్యాలను సమర్పించడం ద్వారా భక్తులు శ్రీరాముడి అనుగ్రహాన్ని పొందుతారని విశ్వసిస్తారు. మీడాక్టర్ఆర్ శ్రీనివాస్ ప్రభుత్వ ఆయుష్ వైద్యాధికారి

# ఆటో డ్రైవర్లకు, జీపు డ్రైవర్లకు, ద్విచక్ర వాహనదారులకు అవగాహన కౌన్సిలింగ్

- సర్కిల్ ఇన్స్పెక్టర్ డి శ్రీనివాసులు
- మండల పోలీస్ అధికారి మహేష్ నాయుడు

రైల్వే కోడూరు జన సముద్రం న్యూస్ మార్చి 26
(రైల్వే కోడూరు నియోజకవర్గ న్యూస్ ఇంచార్జ్ పాణ్యం లోకేష్ బాబు)

ఆంధ్రప్రదేశ్ తిరుపతిజిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం ఓబులవారిపల్లె మండలం చిన్న ఓరంపాడు క్రాస్ రోడ్డులో ద్విచక్ర వాహనదారులకు మరియు ఆటో డ్రైవర్లకు జీబు డ్రైవర్లకు ప్రత్యేక అవగాహన కౌన్సిలింగ్ ద్విచక్ర వాహనదారులు తప్పకుండా హెల్మెట్ ధరించాలని జీపు డ్రైవర్లు పరిమితికి మించి ప్యాసింజర్లను ఎక్కించుకోరాదని, ఆటో డ్రైవర్లు అతివేగం నియంత్రించి ఎక్కువమంది ప్రయాణికులను ఆటోలతో తరలించరాదని ఆటో డ్రైవర్లకు జీపు డ్రైవర్లకు ప్రత్యేక కౌన్సిలింగ్ ఇచ్చిన రైల్వే కోడూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ డి శ్రీనివాసులు ఓబులవారిపల్లె మండల పోలీస్ అధికారి మహేష్ బాబు ఆధ్వర్యంలో ఓబులవారిపల్లె మండలం



లోని పలు ప్రధాన రోడ్డు మార్గాలలో ద్విచక్ర వాహనదారులకు మరియు ఆటోల డ్రైవర్లకు మరియు జీపు ల డ్రైవర్లకు మండల వ్యాప్తంగా కౌన్సిలింగ్ ఇస్తున్నట్లు మండల పోలీస్ అధికారి మహేష్ నాయుడు తెలిపారు

# అమృత్ భారత్ పనులను పర్యవేక్షించిన..
# " ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి, తల్లెం భరత్ కుమార్ రెడ్డి" ..

- కడప జిల్లా రాజంపేట శాసనసభ్యులు , వైఎస్ఆర్సిపి జిల్లా అధ్యక్షులు ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి , గుంతకల్లు రైల్వే డిఆర్సిసి సభ్యులు తల్లెం భరత్ కుమార్ రెడ్డి కలిసి రైల్వే స్టేషన్ సందర్శించారు...

తిరుపతి జిల్లా ఇన్చార్జి న్యూస్ మార్చ్ 26 జన సముద్రం న్యూస్

రాజంపేట రైల్వే స్టేషన్ నందు జరిగిన అమృత్ భారత్ పనులను పర్యవేక్షించడానికి పనులు పురోగతి తెలుసుకోవడానికి ప్రయాణికుల అవసరాల కోసం ఏ సౌకర్యాలు ఉంటే బాగుంటుందో రైల్వే అధికారుల నుంచి సమాచారం సేకరించి ఆ విధంగా రాజంపేట రైల్వేస్టేషన్లో ఆ సౌకర్యాలని కల్పించే దిశగా చర్యలు తీసుకుంటానని చెప్పారు.

రాజంపేట రైల్వేస్టేషన్లో పార్సిల్ ఆఫీస్, రెండు ఎక్సలేటర్ లిఫ్టు, ప్రయాణికుల సౌకర్యార్థం మరో ఫుటొవర్ బ్రిడ్జి, రెండో నెంబర్ ప్లాట్ఫారంలో టాయిలెట్లు , ప్లాట్ ఫామ్ షెల్టర్,రైల్వే అండర్ బ్రిడ్జి నందు మున్సిపల్ పైప్లైన్ డైవర్షన్ మరియు రైల్వేకు అంతరాయంగా ఉన్న



కేబుల్ లను తొలగించి త్వరగా పూర్తయ్యేలా రైల్వే అధికారులతో మాట్లాడిన ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి ..కార్యక్రమంలో పాల్గొన్నవారు రైల్వే సీసీ జనార్ధన్, పాపినేని విశ్వనాథరెడ్డి సుబ్బరామరాజు, తిప్పన నాగభూషణం,ఆర్పిఎఫ్ ఎస్సై త్రివేణి, స్టేషన్ మాస్టర్ గోపి, దండు గోపి, కళ్యాణ్ రెడ్డి ,అమర్,శివశంకర్, చికెన్ శీను తదితరులు పాల్గొన్నారు.

# తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవంలో ప్రతి కార్యకర్త పాల్గొని ఘనంగా నిర్వహించాలి
# మండల టిడిపి అధ్యక్షుడు యనమల మదనమోహన్



లక్కిరెడ్డిపల్లి.. జనసముద్రం న్యూస్ మార్చి 26

తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం రోజున మండలంలోని ప్రతి తెలుగుదేశం పార్టీ కార్యకర్త పాల్గొని ఘనంగా నిర్వహించి ప్రతి ఒక్కరి ఇంటిపైన పార్టీ పసుపు జెండా రెపరెపలాడాలని మండల టిడిపి అధ్యక్షుడు యనమల మదన్మోహన్ కార్యకర్తలకు పిలుపునిచ్చారు గురువారం స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు పార్టీ జెండాను ఆవిష్కరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి నందమూరి తారక రామారావు పేదల కోసం తెలియసం పార్టీని స్థాపించి ఎన్నో సంక్షేమ పథకాలు గ్రామీణులకు పేదలకు అందించిన ఘనత ఎన్టీఆర్ది అన్నారు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి బడుగుల ఆశాజ్యోతి గా నిలిచారన్నారు మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సహకారంతో మండలంలో ఎన్నడు లేని విధంగా అన్ని విధాల 3 కోట్ల రూపాయలతో సిమెంట్ రోడ్లు 6 కోట్ల 75 లక్షల రూపాయలతో తారు రోడ్లు మూడు కోట్ల రూపాయలతో త్రాగునీటి సమస్య పరిష్కరించిన ఘనత మంత్రి రాంప్రసాద్ రెడ్డి అన్నారు అంతే కాకుండా వచ్చే ఏడాదిలోపు జల్జీవన్ పథకం కింద ప్రతి ఇంటికి కొళాయి కలెక్షన్ ఇచ్చి తాగునీరు సమస్య లేకుండా తీర్చేందుకు మంత్రి ఎంతో కృషి చేస్తున్నారని ఆయన అన్నారు ప్రతి కార్యకర్త పార్టీ బలోపేతానికి కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నేత పాపయ్య మండల యువ నాయకుడు పకీరయ్య,మద్దిరేవల సింగల్ విండో అధ్యక్షుడు దేవేందర్రెడ్డిఅగ్రహారండీలర్మన్లరామాంజనేయులు, కావలి ఆంజనేయులు, వట్టికల రమణ, అది మూలం గంగయ్య, రిజ్వాన్,సహదేవ, రెడ్డయ్య, చింతకుంటపల్లి బాబు, పార్టీనాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# పట్లవీడు ముటుకూరు ఆర్టీసీ సర్వీస్ బస్సు గురించి ఎమ్మెల్యే జూలకంటి కి కుక్కమూడి ప్రసాద్ విజ్ఞప్తి

జనసముద్రంన్యూస్, వెల్దుర్తి,మార్చి 26:

పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం లోని పట్లవీడు-ముటుకూరు కు గల ఆర్టీసీ సర్వీస్ బస్ ముటుకూరు గ్రామంలోని ఎస్సీ కాలనీ చివరన ఉన్న బస్టాండ్ వరకు నడిపేలా చూడాలని గురువారం వెల్దుర్తి క్యాంపు కార్యాలయం నందు మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానంద రెడ్డి నిర్వహించిన ప్రజాదర్బార్లో ఆయనను కలిసి పల్నాడు జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మెంబర్ కుక్కమూడి ప్రసాద్ అర్జీ ఇచ్చారు.

**ఈ సందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ**

మాచర్ల నుండి మండాది పట్లవీడు,ఎర్రబాలెం మీదుగా ముటుకూరు వెళ్తున్న పట్లవీడు-ముటుకూరు సర్వీస్ గల బస్సు ముటుకూరులోని బ్రహ్మంగారి గుడి వరకు వచ్చి అక్కడనుండి తిప్పుకొని మరల మాచర్ల వెళ్తుందని బ్రహ్మంగారి గుడి వద్ద నుండి ఎస్సీ కాలనీ దూరంలో ఉంటుందని ఎస్సీ కాలనీ నుండి ఎక్కువ మంది ప్రయాణికులు, ప్రజలు ఈబస్సులో ప్రయాణించటం జరుగుతుందని ప్రధానంగా వివిధ రంగాలలో పనిచేసే కార్మికులు,



విద్యార్థులు వృద్ధులు గర్భిణీలు,

ఆశ వర్కర్లు ఈ కాలనీ నుండే ఎక్కువగా బస్సులో ప్రయాణించటం జరుగుతుందని,

ఈబస్సు గుడి వద్ద ఆగటం వల్ల కాలనీ నుండి కాలినడకననడుచుకుంటూవచ్చేలోపేబస్సువెళ్ళిపోవడం జరుగుతుందని,ఈ విధంగా జరగడం వల్ల పలుమార్లు ప్రయాణికులు ఇబ్బందులు పడ్డారని,

ఈసమస్యను ఎదుర్కొన్నారని నిరాశతో వెనుతిరగటం జరిగిందని,పనులు నిమిత్తం చేరవలసిన గమ్యస్థానానికి చేరుకోలేక పోవడం జరిగిందని,

ఈ విషయాన్ని గమనించి మేము సమస్యను పరిష్కరించమని మాచర్ల ఆర్టీసీ డిఎం వీరస్వామికి ఫిబ్రవరి నెలలోఅర్జీ ఇవ్వటం జరిగిందని

ఆయన సమస్యను పరిష్కరించకపోవడంతో 2026 సోమవారం 23 వ తారీఖున మాచర్ల తహశీల్దార్ కార్యాలయం నందు జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో సమస్యను

పరిష్కరించాలని డిప్యూటీ తహశీల్దార్ వాణికి అర్జీ ఇవ్వటం జరిగిందని అయినా సమస్య పరిష్కారం కాలేదని, ముటుకూరు ఎస్సీ కాలనీ ప్రయాణికుల ప్రజల సౌకర్యార్థమై పట్లవీడు-ముటుకూరు సర్వీస్ గల బస్సును ముటుకూరు ఎస్సీ కాలనీ చివరన ఉన్న బస్టాండ్ వరకు నడిపేలా చూసి సమస్యను పరిష్కరించాలని ఆయనను కోరారు. ఈసమస్యపై ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి సానుకూలంగా స్పందించి సమస్యను వెంటనే పరిష్కరించాలని ఆర్టీసీ డిఎం వీరస్వామిని ఆదేశించారు.

ఈ సందర్భంగా ప్రసాద్ ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానంద రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

# శ్రీ సీతారామ దివ్య చరితం.. శ్రీరామనవమి..!!

తిరుపతి జిల్లా ఇన్చార్జి న్యూస్ మార్చ్ 26 జనసముద్రం న్యూస్

జనకాత్మజా జానకీ జగదంబ రూపిణి జ్యోతిర్మయి,
శుభలక్షణ శోభితాంగి శశిముఖి శాంతస్వరూపిణి;
రఘువంశ తిలకుడైన రాముని హృదయరత్నమై,
భువనమంత వెలుగొందె భక్తజన పావన సౌభాగ్యము!
మృదుమందహాస విహారిణి మానస సరస్సు కమలమై,
మంగళ గుణగణ గర్భిణి మాతృస్వరూపిణి మాధుర్యమై;
అరణ్యాంతర గాఢవిపినమున అనుబంధమై నిలిచినది,
అనురాగ దీప్తి సాక్షిగా అచంచల సత్యసంకల్పమై!
రామో విగ్రహవాన్ ధర్మో రమణీయ గుణసాగరో,
సీతా సహచర్యమున్ సదా సౌమ్యమూర్తి సుపావనుడు;
సముద్రం సైతం సంభ్రమించు శౌర్య గంభీర వైభవం,
సేతుబంధ కీర్తి సాక్షిగా సాగరమే స్తుతించెను!
విరహాగ్ని వేడిలోనూ విశ్వాస దీప్తి మాయంకాక,
సీతా హృదయం సత్యసింధు స్ఫటికమై నిలిచెను;
రాముని నామస్మరణే రక్షణమై మార్గదర్శిగా,
ధర్మదీపికగా దివ్యదాంపత్య గాథను నిలిపెను!
అశోకవాటికలో ఆర్తిగా నిలిచిన ఆ మంగళ రూపం,
అమృతధారల కన్నీరై ఆకాశమున్ పలికె గాథ;
ఆ దుఃఖ గాఢతను చీల్చి ఆంజనేయుని దర్శనముతో,
ఆశల చిగురులు విరిసె ఆత్మవిశ్వాస సాక్షిగా!
లంకాపురి లయగర్జనలో రామబాణ జ్వాలలతో,
దశముఖ దర్ప దహనమై ధర్మజయం ఘోషించగా;
సీతా రాముల కలయికలో సర్వలోక మంగళ గానం,
సత్యసంధాన సౌభాగ్యమై సకలజన హృదయముల నిండె!
శ్రీరామ సీతల నామమిదే శాశ్వత మంత్రస్వరూపము,
చిత్తశుద్ధి చెలిమెలై చిగురించే చైతన్య దీపము;
భక్తి పరవశ తరంగిణిలో భవసాగరము దాటించు,
పరబ్రహ్మ సాక్షాత్కార పథమిదే పావన సత్యము
చైత్రమాస శుక్లపక్ష నవమి పుణ్యకళ్యాణ పర్వదినంబున,



సేవాసౌభాగ్య సుధాసింధువై నా చిత్తమున్ పరిపూర్ణమై;
మంజుల పత్తిపాటి మృదులకరాంబుజములందు
శ్రీసీతారామకల్యాణకృత్యముసుగంభీరమై సాగుచుండగా,
కరుణామయ! కటాక్ష కృపాప్రవాహమే కలిగించితివి ఈ మహాభాగ్యమున్ రామయ్య!
భక్తి పరవశ హృదయంతో శరణాగతి సమర్పించగా,
జన్మార్థక పరమసాఫల్యమై జయనినాదములై విరిసె!
శ్రీ సీతారామ చరణారవింద సేవాసుధా ప్రసాదమున్ స్ఫూర్తి సింధువై,
మంజుల కలమున్ కళామాత కృపతో పద్యరత్నాల వికాసమై;
భక్తహృదయ భావసుమాల వాక్సుధా ప్రవాహమున్ వెలిగించగా,
సీతారామ కటాక్షమే ధన్యజీవిత సత్యమై నిలిచె!
శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవ శుభాకాంక్షలు!

# సిపిఐ ఎంఎల్ పార్టీ నూతన మండల కమిటీ ఎన్నిక



తూర్పుగోదావరి/
సీతానగరం/మార్చి 26/జనసముద్రం న్యూస్ :

స్థానిక సిపిఐ ఎంఎల్ జిల్లా కార్యాలయంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి పలివెల వీరబాబు అధ్యక్షతన బుధవారం నూతన మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా నందమూరి చిట్టి స్వామి, ఉపాధ్యక్షుడిగా సిద్దే నాగరాజు, కోశాధికారిగా పలివెల జ్యోతి, మండల కమిటి మెంబెర్స్ గా వరదా దుర్గ ప్రసాద్,డొల్లా పాపారావు,గొంతే భాను ప్రియ,కడిదల రాధా,తవిటికి సునీత,కురికూరి కృపమ్మ,మేడిద సూర్య,కొత్తపల్లి ఏసమ్మ,తామాడ నాగమణి,చింతపల్లి కృష్ణ,ఈతకోత గంగాధర్,కొండేపూడి ఆదిలక్ష్మి,తెలగవరపు రమేష్,కోడి వేణు,అంద్రు మరియమ్మ,మర్రె చంటమ్మ,సిద్దె రామకృష్ణ తదితరులు ఎన్నిక కావడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా వీరబాబు మాట్లాడుతూ, నూతన కమిటీ సభ్యులు పార్టీ నిబంధనలకు కట్టుబడి పనిచేయాలని, క్రమశిక్షణ తప్పితే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. రాబోయే రోజుల్లో ప్రజా సమస్యలపై, ముఖ్యంగా పేద ప్రజల భూ పోరాటాల కోసం పార్టీ ఐక్యంగా పోరాడుతుందని స్పష్టం చేశారు.

H.O. Mobile : 9494184136
JANASAMUDRAM NEWS
Telugu Daily
RNI APTEL : 16151
జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం
Published by Rajeshwari Publications
www.janasamudram.com fb/janasamudram 9494184136

# మహంతపురంలో పొలంలో గడ్డివాము దగ్ధం.

-రెండు ట్రాక్టర్ లు వరి గడ్డి వాముకు దగ్ధం..
-రైతు,గొల్ల,బలప్పవారి. శివశంకరప్ప పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు..
-ఈఘటనతో సుమారు రూ.30,000లుమేర నష్టం..
-నాలుగు గెదలుకు పశు గ్రాసం కొరత.....



**కుందుర్పి, మార్చి, 26, జనసముద్రం న్యూస్;**
మండలపోలీస్ పరిధిలోని మహంతపురం గ్రామానికి చెందిన,గొల్ల, బలప్పవారి, శివశంకర్ రైతు పొలంలోనేవరిగడ్డివామును వేసుకొన్నారు.
ఈక్రమములోనే బుధవారం రాత్రి 8 గంటల సమయంలో గుర్తుతెలియని వ్యక్తులు గడ్డి వాముకు నిప్పు పెట్టిన సంఘటనలో సంపూర్ణంగా కాలిబూడిద అయిన సంఘటన చోటు చేసుకున్నట్టు గురువారం వెలుగులోకి వచ్చింది. ఈ ఘటనలో రెండు ట్రాక్టర్ ల వరిగడ్డి వామును దగ్ధం అయిన సంఘటన పైన స్థానిక పోలీస్ స్టేషన్ కార్యాలయంలో బాధిత రైతు జి, శివశంకర్ ఫిర్యాదు చేశారు.అరైతు ఈఘటన పైన తెలిపిన వివరాల మేరకు ఇలా. తన పొలంలో గడ్డివాముకు నిప్పు పెట్టిన ఘటనను రాత్రి 8.20 ని,లు సమయంలో పోన్ లో మి పొలంలో అగ్ని మలుగుతుందని సమాచారం చేరవేయగా,తను వెంటనే తిలికించగా గడ్డి వాముకు సంపూర్ణంగా కాలి బూడిదైనదని నిర్ఘాంతంగా వుండిపోయనని పేర్కొన్నారు. ఈ ఘటనలో సుమారు రూ,30,000లు మేర నష్టం వాటిలినట్టు ఫిర్యాదులో పేర్కొన్నారు. మా చిన్న నాన్న జి,చిత్యయ్య పొలంలో లక్ష ముప్పై వేలు విలువచేసిగడ్డివాములుదగ్ధంఘటనజరిగి,20రోజు లకే మళ్లీ నా పొలంలో జరగడం బాధాకరమైన విషయం అన్నారు.
ఈఘటనపైన పోలీసులు సందర్శించి పరిశీలించి భవిష్యత్తులో నిప్పు పెట్టిన ఘటనలో నిందితుల పత్తా పడితే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని పోలీస్ అధికారులు బాధ్యతలు విజ్ఞప్తి చేశారు.

# మండల ఆసుపత్రిని 30 పడకల కేంద్రంగా పదోన్నతి కల్పించాలి.

- మెరుగైన వైద్య చికిత్స కోసం వ్యక్తులు కళ్యాణదుర్గం, అనంతపురంకు చేరాలంటే చాలా దూరం.
- ఈ రెండు కేంద్రాలును గాయపడ్డ వ్యక్తులు చేరేలోగా తనువు చలించాల్సిందే.
- మండల జనాభా 64,000లు పైచిలుకు.
- జిల్లా ఉన్నతాధికారులు , ఎంపీ ,ఎమ్మెల్యే ప్రతినిధులు తమ సమస్యను పరిష్కరించాలిని విజ్ఞప్తి.
- రవాణా సౌకర్యాలు అంతంత మాత్రమే.!.
- వ్యాధులు భారిన పడిన ప్రజలు ఇబ్బందులు.






**కుందుర్పి, మార్చి 26, జన సముద్రం న్యూస్ :**
మండల కేంద్రమైన కుందుర్పిలో వెలసిన కుందుర్పి మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రమును సామాజిక ఆరోగ్యకేంద్రంగా పదోన్నతి కల్పించాలని బుధవారం మండల ప్రజలు జిల్లా అధికారులును కోరారు. ఈనేపథ్యంలో కుందుర్పి మండలం జనాభా 64,000 పై చిలుకున కలదని తెలుస్తుంది. కుందుర్పి మండలానికి అనుబంధంగా ఉన్న 13 గ్రామ పంచాయతీలలోని 41 గ్రామాలు వారు ఏదైనా అత్యవసర ఆరోగ్య సమస్యలు తలిత్తితే ఎవ్వరైన వ్యక్తులు ఆరోగ్య చికిత్స నిమిత్తం వైద్యచికిత్స చూపించుకోవడానికి వాహనాలులో కళ్యాణదుర్గం 32కి,మిలు లేదా అనంతపురం 97కి,మిలు ప్రయాణం వెళ్ళవలసి వస్తుందని మండల పరిధిలోని వివిధ గ్రామాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ రెండు కళ్యాణదుర్గం, అనంతపురం, కేంద్రాలు చాలా దూరంలో ఉన్నందున మాకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. తద్వారా రవాణా సదుపాయం కూడా అంతంత మాత్రమే అనారోగ్యంతో ఉన్న ప్రజలు ఇబ్బందులు గురవుతున్నారు అని ఆందోళన చెందుతున్నారు.
ప్రస్తుతం కుందుర్పిలో వున్న ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రమును సామాజిక ఆరోగ్య కేంద్రంగా అప్డేట్ చేస్తే కుందుర్పి మండల వ్యాప్తంగా ప్రజలకి చాలా ఉపయోగకరంగా ఉంటుందని ఆశా భావం వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సదుపాయాలు అత్యవసర చికిత్సకి సరిపోదు . అనివార్యమైతే ఏదైనా ప్రమాదాలు ఆకస్మికంగా జరిగితే ఉన్నత ఆసుపత్రికి తీసుకు వెళ్లే లోపు పరిస్థితి చేయి దాటి పోతుందని , పాలువురు మృత్యువాత పడిన సంఘటనలు లేకపోలేదని ప్రజల మదన పడుతున్నారు. కావున కుందుర్పి మండల వ్యాప్తంగా ఉన్న ప్రజా ప్రతినిధులు , ఆయా గ్రామ పెద్దలు ఈ విషయాన్ని ఆలోచించి ఒక నిర్ణయం తీసుకుంటే రాజకీయ నాయకులు మరియు ప్రజలు ఏకమై ఇప్పుదున్న ఆసుపత్రిని ముప్పై పడకల సామాజిక ఆరోగ్య కేంద్రం గా మార్చినట్లయితే వైద్యులు మరియు వైద్య పరికరాలు వైద్య సేవలు మెరుగుపడతాయని, అందుబాటులోకి వస్తాయని చెప్పారు. ఈ విషయంలో ప్రజా ప్రతినిధులు రాజకీయ నాయకులు ఆలోచించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉంది అని ప్రజలు భావిస్తున్నారు. అనంతపురం ఎంపీ, అంబికా లక్ష్మీనారాయణ, కళ్యాణ దుర్గం శాసనసభ్యులు, అమిలినేని, సురేంద్రబాబు,లు స్థానిక ఆరోగ్య కేంద్రాన్ని సామాజిక ఆరోగ్య కేంద్రం అప్డేట్ చేయాలని ప్రజలు విజ్ఞప్తి చేశారు. ఇప్పటికైన జిల్లా కలెక్టర్ డిఎంహెచ్ఓ అధికారులు, ఎమ్మెల్యే ఎంపీ ప్రజాప్రతినిధులు స్పందించి ఇందుర్తి ఆరోగ్య కేంద్రం, సామాజిక ఆరోగ్య కేంద్రంగా అప్డేట్ చేసేలా చర్యలు తీసుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉంది అని మండల ప్రజలు కోరుతున్నారు.

# కుందుర్పిలోఘనంగా విమాన గోపుర కలశ ప్రతిష్ట.

- వేదపండితుడిచే మంత్రంతో వృత్తాంతం హోమం.
- భక్తుల ఆర్థిక సౌజన్యంతో సుందరమైన ఆలయం నిర్మితం.
- విశేషంగా తరలి వచ్చిన భక్తులు.






**కుందుర్పి, మార్చి 26, జనసముద్రం న్యూస్ :**
పరమేశ్వర స్వామి శివా పాహిమాం, పాహిమాం అని భక్తులు తమ కోరిన కోరికలను తీర్చాలని, తమను చల్లగా దీవించాలని శరణు శరణం వేడుకునేలా ఆకాంక్షించారు. మండల కేంద్రమైన కుందుర్పి గ్రామంలో స్థానిక భద్ర కుంట సమీపంలో వెలసిన గుమ్మటం శివాలయంలో ఈనెల 24, 25న, రెండు రోజులపాటు విమాన గోపర కలశ ప్రతిష్ట కార్యక్రమాన్ని తలపెట్టారు.
ఈ కార్యక్రమంలో భాగంగా బుధవారం రెండో రోజు శివాలయం వద్ద బ్రహ్మ ముహూర్తం 5-28 నిమిషాల సమయంలో వేద పండితుడు అజయ్ సింహ మంత్రోత్సవ నడుమ విమాన గోపురం కలశ ప్రతిష్ట ఘనంగా చేశారు. ఓం నమశ్శివాయ, హరి హర, శంకర ,మహాదేవ ,శంభో శంకర బోలా శంకర్, కాళ బైరేశ్వర , నామస్మరణతో ఆలయం మారం మ్రెగింది. అనంతరం ఆలయంలో లింగోద్భావ రూపంలో వెలసిన పరమేశ్వరుడికి అర్చకులు ఆధ్వర్యంలో భక్తులు విశేష పూజా కార్యక్రమాలును నిర్వహించారు.
అంతక మునకు ఆలయము గోపురమును వివిధ రకాల పూలమాలలతో విద్యుత్ దీపాలతో పచ్చటి తోరణాలతో చూపర్లను విశేషంగా అలరించేలా సర్వాంగ సుందరంగా అలంకరణ చేశారు. శివలింగానికి నాగ భరణ, గూలాబి,బిల్వ పత్రి,తో పుష్కలంకరణ చేశారు. ఆలయ ప్రాంగణంలో తొలత ప్రాణ ప్రతిష్ట కళాన్యాసం, వృత్తాంగ హోమం, బలిహరణం ,పూర్ణహుతి, కుంబాభిషేకం ,జ్వాలా దర్శనం, ధ్యాన దర్శనం, కార్యక్రమాలను వేద పండితుడు అజయ్ సింహ ఆద్వరంలో మంత్రోచ్చారణ నడుమ కొనసాగింది. అనంతరం భక్తాదాలకు తీర్థప్రసాదాలు అన్న సంతర్పణ చేపట్టినారు ఆలయ కమిటీ నిర్వాహకులు. భక్తాదులు ఆర్థిక వితరణతో రూ,సమారు మూడో లక్షల వ్యయం వెచ్చించి 75 అడుగుల ఎత్తులో ఉన్న ఆలయ గోపురంకు రూ లక్ష రూపాయల విలువ చేసే నూతన విమాన గోపర కలశంను సుందరంగా అలంకరించారు. శీతల స్థితికి చేరిన ఆలయాన్ని తిరిగి పూర్వ మహర్దశ తీసుకోవడానికి రూ 3 లక్షల 25 వేలు పైచిలుకుగా భక్తుల ఆర్థిక సౌజన్యంతో శోభాయ మానంగా నిర్మించడానికి సాధ్యమైంది. గత ఎనిమిది వందల సంవత్సరాల క్రితం జైనుల కాలంలో నిర్మించిన పురాతన ఆలయం శీధిలా వ్యవస్థకు చేరుకోగా. యువకుల ఆధ్వర్యంలో చేయి చేయి కలిపి సుందరంగా నిర్మించడానికి భక్తుల సహాయ సహకారాలు అందించిన వారికి పేరు పేరునా కమిటీ సభ్యులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. స్వామివారిని దర్శించుకోవడానికి భక్తులు విశేష సంఖ్యలో తరలివచ్చారు.
ఈ కార్యక్రమంలో పౌరోహితులు ఆలూరు, నరేష్, మహేష్, రాజప్ప, రామాంజనేయులు, మరి స్వామి, ఆంజనేయులు,సినియర్ జర్నలిస్ట్, కోదండరాములు, మంజునాథ, తిప్పే స్వామి, నాగరాజు, రంగప్ప, భక్తాదులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# వేదమంత్రాల నడుమ ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామి బ్రహ్మోత్సవాలకు అంకురార్పణ

## మార్చి 27న ధ్వజారోహణం







**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, మార్చి 26:**
ఒంటిమిట్టలోని శ్రీ కోదండరామస్వామివారి ఆలయంలో నిర్వహించనున్న వార్షిక శ్రీరామనవమి బ్రహ్మోత్సవాలకు భక్తి భావపూర్వక వాతావరణంలో వేదమంత్రాల నడుమ గురువారం రాత్రి శాస్త్రోక్తంగా అంకురార్పణ జరిగింది.
పురాతన చారిత్రక ప్రాశస్త్యాన్ని కలిగిన ఈ ఆలయంలో ఒకే శిలపై శ్రీ సీతారామ లక్ష్మణుల దివ్య మూర్తులు వెలసి ఉండటంతో ఒంటిమిట్టను "ఏకశిలానగరం"గా కూడా పిలుస్తారు. ఈ పవిత్రక్షేత్రంలో మార్చి 26 నుండి ఏప్రిల్ 5వ తేదీ వరకు జరిగే బ్రహ్మోత్సవాల కోసం ఆలయం ఆధ్యాత్మిక వాతావరణంతో ముస్తాబైంది.
గురువారం ఉదయం సుప్రభాత సేవతో స్వామివారిని మేల్కొలిపి,పరివారదేవతలకుతిరుమంజనంనిర్వహించారు. అనంతరం మూలవర్లకు వ్యాసాభిషేకం, ఆరాధన, అర్చనలను శాస్త్రోక్తంగా చేశారు. సాయంత్రం 6 గంటల నుండి అర్చకుల వేదమంత్రాల నడుమ అంకురార్పణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.
ఈ సందర్భంగా శ్రీ సీతారామ లక్ష్మణుల ఉత్సవమూర్తులను సర్వాంగ సుందరంగా అలంకరించి ప్రత్యేక వేదికపై కొలువుదీర్చి విష్వక్సేన పూజ, కలశ ప్రతిష్ఠ, కలశపూజ, వాసుదేవ పుణ్యాహవచనం, కంకణధారణ వంటి శాస్త్రోక్త కర్మలను నిర్వహించారు. అనంతరం పుట్టమన్ను సేకరణ కార్యక్రమం భక్తిశ్రద్ధలతో జరిగింది.
మార్చి 27న ధ్వజారోహణం
శుక్రవారం ఉదయం 9.30 నుండి 10.15 గంటల మధ్యవృషభలగ్నంలోధ్వజారోహణం నిర్వహించనున్నారు. దీంతోశ్రీ కోదండరామస్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాలు వైభవంగా ప్రారంభం కానున్నాయి.
అనంతరం ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు శ్రీరామనవమి ఆస్థానం నిర్వహిస్తారు. సాయంత్రం 4 నుండి 7 గంటల వరకు పోతన జయంతి కార్యక్రమం, కవి సమ్మేళనం జరుగనుంది. రాత్రి 7 నుండి 9 గంటల వరకు శేష వాహనసేవను భక్తులు వీక్షించనున్నారు.
ఈ కార్యక్రమంలో ఆలయ డిప్యూటీ ఈవో ఎ. ప్రశాంతి, ఏఈవో బాలరాజు, సూపరింటెండెంట్ హనుమంతయ్య, టెంపుల్ఇన్స్పెక్టర్నవీన్, ఆలయ అర్చకులు పాల్గొన్నారు.

# వరద కాలువలో గోదారమ్మ పరవళ్ళు

- ఫలించిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కృషి
- లక్ష్మీపూర్ గాయత్రి పంపు హౌస్ నుండి వరద కాలువకు నీటిని విడుదల చేసిన అధికారులు
- కొండన్నపల్లి వద్ద వరద కాలువలో పూజలు చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, రైతులు




**చొప్పదండి(జనసముద్రం న్యూస్):**
చొప్పదండి నియోజకవర్గం లో రైతులు సాగుచేసిన పంటలు ఎండిపోకుండా చివరి మడి వరకు సాగునీరు అందించి కాపాడుకుంటామని తాను ఇచ్చిన హామీని నిలబెట్టుకున్నారు చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం. రెండు రోజుల క్రితం రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డిని కలిసి వరద కాలువకు నీటిని విడుదల చేయాలని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కోరారు. ఎమ్మెల్యే విజ్ఞప్తి మేరకు సానుకూలంగా స్పందించిన మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి వరద కాలువకు నీటిని విడుదల చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ మేరకు గురువారం రామడుగు మండలం లక్ష్మీపూర్ గాయత్రి పంప్ హౌస్ నుండి అధికారులు వరద కాలువకు నీటిని విడుదల చేశారు. పొట్ట దశలో ఉన్న పంటలను కాపాడడానికి గోదారమ్మ వరద కాలువలో పరవళ్ళు తొక్కింది. చొప్పదండి నియోజకవర్గం రైతులకు భరోసా కల్పిస్తూ వరద కాలువ నిండుగా ప్రవహించింది. దీంతో కొండన్నపల్లి కురిక్యాల గ్రామాల మధ్య వరద కాలువ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, రైతులు పెద్ద ఎత్తున చేరుకున్నారు. వరద కాలువలో పసుపు, కుంకుమ, పువ్వులు చల్లి గోదారమ్మకు స్వాగతం పలికారు. రైతుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని సకాలంలో వరద కాలువకు నీటిని విడుదల చేయించిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంకు కాంగ్రెస్ పార్టీ నాయకులు, రైతులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పురుమాళ్ళ మనోహర్, సర్పంచ్ల సంఘం మండల అధ్యక్షుడు ముద్దం నగేష్, మాజి సింగిల్ విండో చైర్మన్ వెలిచాల తీర్మల్ రావు, సర్పంచులు రేండ్ల శ్రీనివాస్, రామిడి రాజిరెడ్డి,బీర్ల ఆనందం, పడాల భాగ్యలక్ష్మి రాజన్న, కాదరి హారిక కనకయ్య,గునుకొండ బాబు,లింగాల లింగయ్య, గుడి రజిని ప్రవీణ్ రెడ్డి, శ్రీనివాస్, దానే అనసూర్య ఒదేలు, లావణ్య తిరుపతి, బాబ లక్ష్మి మధు, కవిత మల్లేశం, దుబ్బాసి బుచ్చయ్య,మేర్జ కొండయ్య, మ్యాక వినోద్, తదితరులు పాల్గొన్నారు.

# వేలగ్రో బయో సైన్సెస్ ఆధ్వర్యంలో రుక్మాపూర్ సైనిక్ స్కూల్ కు సామాగ్రి అందజేత




**చొప్పదండి(జనసముద్రం న్యూస్):**
సిఎస్ఐఆర్ ఇనిషియేటివ్ ఆఫ్ వేలగ్రో బయో సైన్సెస్ ప్రైవేట్ లిమిటెడ్ వారు రెండు లక్షల ఏబది వేల రూపాయల విలువ గల, గంటకు 1000 లీటర్ల నీరును అందించే ఆర్వో ప్లాంట్ మరియు లక్ష డెబ్బై వేల రూపాయల విలువగల 40టేబుల్స్ మరియు 40ఐరన్ చైర్స్ ను టిజిఎస్ డబ్ల్యూఆర్ సైనిక్ స్కూల్ రుక్మాపూర్ విద్యార్థులకు అందజేశారు.
ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం ప్రతి సంవత్సరం ఎంతో కొంత సామాజిక సేవ ద్వారా విద్యాసంస్థలకు, ఓల్డ్ ఏజ్ హోమ్స్ కి, మరియు క్యాన్సర్ పేషంట్లకు చేయూత అందించడం. ఈ కార్యక్రమంలో ఆర్ ప్రసాద్ బాబు మేనేజర్ రెగ్యులేటరీ, జి శ్యామ్ శంకర్ సర్వీస్ లీగల్ ఫెయిర్, డి అవినాష్ ఫీల్డ్ డెవలప్మెంట్ లీడర్ పాల్గొని సంస్థకు అందించారు. వీరిని పాఠశాల ప్రిన్సిపల్ వి.లింగయ్య మరియు వైస్ ప్రిన్సిపల్ శ్రీనివాస్, ప్రమోద్ రాజ్, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయేతార సిబ్బంది మరియు విద్యార్థులు వేలగ్రో సంస్థకి మరియు సంస్థ బృందానికి కృతజ్ఞతలు తెలిపారు.




Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram